# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :77 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 15-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## సీఎం పదవి నుంచి తొలగించాలనడం అవివేకం

న్యూఢిల్లీ,కేజ్రీవాల్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని వేసిన పిటిషన్‌ని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం కేజ్రీవాల్‌ని ఈడీ, సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయన ఇటీవలే బెయిల్‌పై బయటకి వచ్చారు. అయితే జైలు శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని పేర్కొంటూ కాంతి భాటీ అనే వ్యక్తి ఏప్రిల్‌లో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ విచారణకు హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీం తలుపు తట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కేజ్రీవాల్‌ని సీఎం పదవి నుంచి తొలగించాలని అడిగే చట్టపరమైన హక్కు పిటిషనర్‌కి

## వారణాసిలో ప్రధాని మోదీ నామినేషన్..



వారణాసి: ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి ముందు.. ప్రధాని మోదీ కాలభైరవ ఆలయంలో పూజలు చేశారు.

అంతకుముందు గంగాతీరంలోని దశాశ్వమేధ ఘాట్‌లో పూజలు చేసి హారతి ఇచ్చారు. దశాశ్వమేధ ఘాట్ నుంచి నమోఘాట్‌కు చేరుకుని మోదీ పూజలు చేశారు. అనంతరం అక్కడినుంచి కాలభైరవ ఆలయానికి ప్రధాని మోదీ వెళ్లారు. అక్కడి నుంచి కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు.కాగా.. ప్రధాని మోదీ నామినేషన్ కార్యక్రమానికి బీజేపీ భారీ ఏర్పాట్లు చేశారు. అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలు విపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. ఏపీ నుంచి కూటమి నేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ హాజరయ్యారు.వారణాసిలో నామినేషన్ దాఖలు చేయడానికి ముందు, ప్రధాని మోదీ సోమవారం సాయంత్రం వారణాసిలో ఐదు కిలోమీటర్ల మేర భారీ రోడ్‌షో నిర్వహించారు. లోక్‌సభ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన రోడ్‌షో ఇప్పుడు తన జీవితంలో మరచిపోలేని ఘట్టంగా నిలిచిపోతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

## కడపలో లోక్ సభ స్థానంలో షర్మిల పరిస్థితి ఇదేనా?

అమరావతి,ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికర అంశాలు తెరపైకి వచ్చాయి. పలు అవాంఛనీయ సంఘటనలూ జరిగాయి. ఏది ఏమైనా.. ఎక్కడా రీపోలింగ్ జరగాల్సిన అవసరం లేదని ఎన్నికల కమీషన్. ఆ సంగతి అలా ఉంటే... ఈ ఎన్నికల్లో అత్యంత ఆసక్తికరమైన లోక్ సభ స్థానాల్లో ఒకటైన కడపలో పోలింగ్ సరళిపై ఆసక్తికరమైన విషయం తెరపైకి వచ్చింది.అవును... ఏపీలో అత్యంత రసవత్తరంగా సాగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలు కీలక నియోజకవర్గాల్లో జరిగిన పోలింగ్ సరళి నేపథ్యంలో గెలుపోటములపై ??విశ్లేషణలు తెరపైకి వస్తున్నాయి. ఈ సందర్భంగా ఏపీ పీసీసీ చీఫ్ షర్మిళ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కడప లోక్ సభ స్థానంపై ఆసక్తికరమైన చర్చ తెరపైకి వచ్చింది.ఇందులో భాగంగా.. కడప లోక్ సభ నియోజకవర్గంలో ఓటింగ్ సరళిని గమనిస్తే.. కొంతమేర క్రాస్ ఓటింగ్ జరిగిందని చెబుతున్నారు. ప్రధానంగా... కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు నియోజకవర్గాల్లో కొంత వరకు క్రాస్ ఓటింగ్ జరిగిందని సమాచారం. ఇందులో భాగంగా... రెండు మూడు శాతం ముస్లింల ఓట్లు కూడా కాంగ్రెస్‌కు పడ్డాయని అంటున్నారు.అయితే ఈ క్రాస్ ఓటింగ్ షర్మిలకు కలిసొస్తుందా.. ఈ ఎన్నికల్లో ఆమెను గట్టెక్కిస్తుందా అంటే.. లేదనే స'మాధానం వస్తోందని! ఇదే సమయంలో కొంత వరకు క్రాస్ ఓటింగ్ జరిగిన మాట వాస్తవమే కానీ.. ఆ కొద్దిపాటి క్రాస్ ఓటింగ్ వైసీపీ విజయాన్ని ఆపలేదనే



అభిప్రాయాలు తెరపైకి వస్తున్నాయి. అయితే ఈ క్రాస్ ఓటింగ్ కి ప్రధానంగా రెండు కారణాలని అంటున్నారు.ఇందులో భాగంగా... స్వయంగా టీడీపీ నేతలే ఎంపీ ఓటు షర్మిళకు వేయమన్నారనేది ఒకటికాగా... షర్మిళపై సానుకూలత వల్ల కాకపోయినా అవినాష్ పై వ్యతిరేకతతోనూ ఈ క్రాస్ ఓటింగ్ జరుగుతోంది. అనినాష్ పై కోపంగా ఉన్న పలువురు వైసీపీ కార్యకర్తలకు షర్మిళ ప్రయామ్నాయం అయ్యారని అంటున్నారు. అయితే అది గెలుపును అందించే స్థాయిలో కాకపోవచ్చని అంటున్నారు!కాగా... 2019 లోక్ సభ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి అవినాష్ రెడ్డికి 7,83,499 ఓట్లు రాగా... టీడీపీ అభ్యర్థి ఆదినారాయణ రెడ్డికి 4,02,773 ఓట్లు వచ్చిన సంగతి తెలిసిందే.

## మిగతా మూడు దశల్లో మార్పు వచ్చేనా



న్యూఢిల్లీ,మే14: కాంగ్రెస్‌లో మార్పు కనిపించడం లేదు. ప్రజలకు చేరువయ్యే ప్రకటనలు రావడం లేదు. కేవలం డబ్బుల పంపిణీ, మహిళల ఖాతాల్లో లక్ష జమవంటి పథకాలతో ఎన్నికల్లో గట్టెక్కాలని చూస్తోంది. కర్నాకట తరవాత తెలంగానలో అధికారం రావడంతో అలాంటి పథకాలతో కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించి ముందుకు సాగుతోంది. కర్నాటకలో బిజెపి అవినీతి, తెలంగాణలో కెసిఆర్ అహంకారం వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేశారు. అంతేగాని సంస్థాగతంగా కాంగ్రెస్ బలంగా ఉందనడానికి లేదు. కాంగ్రెస్ ఉచిత హామీలు ఏ మేరకు ఫలించాయన్నది రేపటి ఫలితాల్లో తేలనుంది. దేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ కేవలం 2.32 శాతం మాత్రమే సంపాదించింది. ఉత్తరాఖండ్‌లో అధికారంలో ఉన్న బిజెపిని ఓడించే పరిస్థితులు ఉన్నప్పటికీ గెలిపించగల నాయకత్వం లేదని రుజువు చేసుకుంది. పంజాబ్‌లో ఆఖరి రోజుల్లో ముఖ్యమంత్రిని తొలగించి, ఆచరణ సాధ్యం కాని ప్రయోగాలు చేసి కుప్పకూలిపోయింది. 30 మంది కాంగ్రెస్ అభ్యర్థులు పంజాబ్‌లో డిపాజిట్ కోల్పోయారు. పదేళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది. 2014లో కాంగ్రెస్ 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉండేది. ఇప్పుడు కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. 2013కు ముందు 15 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ఢిల్లీలో అధికారంలో ఉండేది. 2020 ఎన్నికల్లో ఆ పార్టీకి ఢిల్లీలో కేవలం 5 శాతం ఓట్ల కంటే తక్కువ వచ్చాయి. 63 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పూర్తిగా తుడిచి పెట్టుకుని పోయింది. ఢిల్లీ, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ తలరాతని మార్చగలిగిన శక్తి ఇప్పుడున్న ముగ్గురు నేతలకు లేదు. అయితే కాంగ్రెస్ ఇప్పటికీ మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఎంతో కొంత బలంగా ఉన్నది. ఇందులో కర్నాకట, తెలంగాణల్లో అధికారం దక్కించుకుంది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా క్రింది స్థాయి నుంచి పార్టీలో జవజీవాలు కల్పించాల్సి ఉన్నది. గ్రామ స్థాయినుంచి పార్టీని బలోపేతం చేయాల్సి ఉన్నది. దళితులు, వెనుకబడిన వర్గాలు మళ్లీ కాంగ్రెస్ పట్టులోకి వచ్చేందుకు ఏమిచేయగలమా అని ఆ పార్టీ నేతలు ఆలోచించాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ జనంలో కదలిక తేగలిగిన పరిస్థితిలో ఉన్నదా లేదా, తెచ్చేందుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి అని ఆ పార్టీ నేతలే చర్చించుకోవాలి. జనంలో కదలిక రావాలంటే జనాన్ని ఆలోచింపచేసే ఒక సిద్దాంతం, లేదా నినాదం అవసరం. ఎలాంటి నిర్ణయాలు తీసుకుని వెళితే ప్రజలు నమ్ముతారన్నది ముఖ్యం. ఆ దిశగా ఆలోచన చేయాలి. లేకుంటే కాంగ్రెస్ చరిత్రపుటల్లో మాత్రమే కనిపిస్తుంది. అందుకు మిగిలిన మూడు దశల ఎన్నికల్లో అయినా సంయమనంతో, స్పష్టతతో ముందుకు సాగాల్సి ఉంది. అప్పుడే కాంగ్రెస్‌ను నమ్ముతారు. మైఆనర్టీ ఓట్ల కోసం వెంపర్లాడితే మెజార్టీ ప్రజల తిరస్కరణకు గురికాక తప్పదు.

## రద్దీగా నగరం.. మెట్రో అదనపు ట్రిప్పులు

ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళ్లి ఏపీ వాసులు తిరుగు పయనమయ్యారు. ఏపీ నుంచి హైదరాబాద్‌కు చేరడంతో నగరం ఏపీ వాసులతో రద్దీగా మారింది. రైల్వేస్టేషన్, బస్టాండ్‌లతో పాటు మెట్రో స్టేషన్‌లు కిక్కిరిపోయింది. కాగా, హైదరాబాద్‌కు శివారుకు చేరుకున్న ప్రజలు అక్కడి నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రోను ఆశ్రయిస్తుండడంతో రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. మెట్రో ప్రాంగణాలు ప్రయాణికులతో రద్దీగా మారాయి. ముఖ్యంగా విజయవాడ వైపు నుంచి వచ్చే ప్రయాణికులు ఎల్బీనగర్ వద్ద దిగి మెట్రో ఎక్కేస్తుండడంతో ఎల్బీనగర్-మియాపూర్ రూట్ ఒక్కసారిగా రద్దీగా మారింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ ఉదయం అరగంట ముందే అంటే 5.30 గంటలకే మెట్రో సేవలు ప్రారంభమయ్యాయి. అంతేకాదు,



ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని నేడు అదనపు ట్రిప్పులు నడిపాలని మెట్రో నిర్ణయించారు.

## బీజేపీకి 200 సీట్లు మించవు!

కోల్‌కతా,ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ అంచనా తప్పుతుందని, బీజేపీకి 200 సీట్లకు మించి రావని ప్రముఖ న్యాయవాది, ఉద్యమకారుడు ప్రశాంత్ భూషణ్ అంచనా వేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా బలమైన సెంటిమెంటు రాజుకుందన్నారు. బీజేపీని ప్రజలు 'ప్రజాస్వామ్యానికి ముప్పు'గా పరిగణిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా.. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతాబెనర్జీని పక్కన పెట్టి, ఎన్డీయేని గద్దె దింపగలిగితే.. పార్లమెంటులో ఇండియా కూటమికి కాంగ్రెస్ నేతృత్వం వహించాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ చేసిన 'మటన్, మంగళసూత్రాలు, గేదెలు' వంటి వ్యాఖ్యలపై ప్రశాంత్ భూషణ్ మండిపడ్డారు. ఎన్నికల్లో తన పట్టు జారిపోతోందని గ్రహించడం వల్లే మోదీ ఇలాంటి అసహన పూరిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. "పలు కారణాలతో బీజేపీపై బలమైన వ్యతిరేక సెంటిమెంటు రాజుకుందని భావిస్తున్నా. వారు(బీజేపీ) ప్రజాస్వామ్యానికి ముప్పుగా ప్రజలు భావిస్తున్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి ప్రతిపక్ష నేతలను జైళ్లకు పంపించారని ప్రజలు విశ్వసిస్తున్నారు. వారికి(ప్రతిపక్షాలు) కీలక ఎన్నికల సమయంలో నిధులు సరఫరా కాకుండా అడ్డంకులు సృష్టించారని నమ్ముతున్నారు. ఇవన్నీ వారి(బీజేపీ)పై ప్రజల్లో ఆగ్రహాన్ని పెంచాయి" అని భూషణ్ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. "బీజేపీకి ప్రజాదరణ క్షీణించడం వెనుక 'మత ప్రచారం' కూడా ఒక కారణం. దీనిని ప్రజలు హర్షించరు. దేశాన్ని మతపరమైన మార్గాల్లో విభజించే అంశంగానే పరిగణిస్తారు. ఇది దేశాన్ని బలహీనపరుస్తుందని మెజారిటీ ప్రజలు విశ్వసిస్తున్నారు" అని తెలిపారు. ఈ పరిణామాలను అంచనా వేస్తే బీజేపీ తిరిగి అధికారంలోకి రాదన్న భావన కలుగుతోందన్నారు. "నా ఉద్దేశం ప్రకారం 200 సీట్లు తెచ్చుకోవడం కూడా కష్టమే" అని వ్యాఖ్యానించారు.



అది మద్దతుదారుల మాట

"తదుపరి ప్రధాని అయ్యే సామర్థ్యం కేవలం మోదీకి తప్ప ఈ దేశంలో మరెవరికీ లేదు" అన్న మాజీ ప్రధాని దేవెగౌడ వ్యాఖ్యలపై ప్రశాంత్ భూషణ్ మండిపడ్డారు. మోదీ హార్డ్‌కోర్ మద్దతు దారులకు మాత్రమే ఇలా అనిపిస్తుందని, ఆయనొక్కరే వారికి 'ఏకైక ఆప్షన్'గా కనిపిస్తారని అన్నారు. "మెజారిటీ ప్రజలు అలా(మోదీ ఒక్కరే తదుపరి ప్రధాని) చెబుతున్నట్టుగా నేను భావించడం లేదు. ఒక్క బీజేపీ హార్డ్‌కోర్ మద్దతు దారులు మాత్రమే అలా చెబుతున్నారు. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడితే అది కాంగ్రెస్ వల్లేనని చెప్పారు. అయితే, దీనిలో తృణమూల్ కాంగ్రెస్ ఖచ్చితంగా భాగస్వామ్యం అవుతుందని భావిస్తున్నట్టు తెలిపారు. కానీ, కూటమిని ముందుకు నడిపించడంలో మమత విఫలమవుతున్నారని, ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కాంగ్రెసదే ప్రముఖ పాత్ర అవుతుందన్నారు. ఆ పార్టీకే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉందని ప్రశాంత్ భూషణ్ అంచనా వేశారు.

## సినిమాలని తలపించిన ఏపీ ఎన్నికలు



అమరావతి,ఏపీలో తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఊహించని స్థాయిలో ప్రజా స్పందన వచ్చింది. గతంలో కంటే ఈ సారి ఓటింగ్ శాతం పెరిగిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఏపీ రాజకీయాలు అంటేనే దేశవ్యాప్తంగా ఓ ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. దేశంలోనే ఎన్నికల కోసం అత్యధికంగా డబ్బులు ఖర్చు చేసే నాయకులు ఏపీలోనే ఉన్నారు. విచ్చలవిడిగా ఓట్ల కోసం డబ్బులు వెదజల్లుతారనే ఆరోపణలు ఉన్నాయి.ఓటుకు 5 వేల రూపాయిల వరకు కొన్ని చోట్ల ఇచ్చారని.. 10 కోట్ల నుంచి 100 కోట్ల వరకు నియోజకవర్గానికి ఖర్చు చేశారని టాక్స్ నడిచాయి. ఇక గొడవల ఏ రేంజ్ లో నడిచాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగానే సినిమాల్లో చూపిస్తారని మరోసారి అర్థమైంది. అప్పట్లో సోషల్ మీడియా ప్రభావం లేకపోవడం వలన అలా జరిగింది ఇలా జరిగింది అని చెబితే వినేవాళ్ళం. కానీ ఈసారి ఎన్నికల వేడి విడియోల రూపంలో సినిమాల సీన్స్ ను తలపించేలా వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.సినిమాలలో చూపించిన తరహాలో హింసాత్మక సంఘటనలు నిజంగా జరిగే అవకాశం లేదని చాలా మంది భావిస్తారు. అయితే వారికి ఏపీ ఎన్నికలు చూపిస్తే వీటికంటే సినిమానే బెటర్ అనే అభిప్రాయం రావడం గ్యారెంటీ. ముఖ్యంగా రాయలసీమ, పల్నాడు ప్రాంతాలలో అయితే సోమవారం ఎన్నికల సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనలు సినిమాని మించిన యాక్షన్ ఎంటర్టైన్మెంట్ ఇచ్చాయని అభిప్రాయం వ్యక్తం అవుతోంది.ఓ ఎమ్మెల్యే పబ్లిక్‌గా ఓటర్ మీద దాడి చేయడం. అతని మీద ఓటర్ ఎటాక్ చేశారు. మరో ఎమ్మెల్యే పోలింగ్ బూత్ లోకి వెళ్లి ప్రత్యర్థి పార్టీ ఏజెంట్ లని బలవంతంగా బయటకి లాక్కొని వచ్చి రిగ్గింగ్ కి పాల్పడే ప్రయత్నం చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు, రాళ్ళు, కర్రలతో దాడులు చేసుకున్నారు, నాటుబాంబులు విసురుకున్నారు. వెంటాడి, వెంటాడి కొట్టుకుంటూ వెళ్లారు.పోలింగ్ ఏజెంట్ లని కిడ్నాప్ చేశారు. ఈవీఎం మిషన్ లని ధ్వంసం చేశారు. సీసీ కెమెరాలు ధ్వంసం చేసి రిగ్గింగ్ లకి పాల్పడ్డారు. ఎమ్మెల్యే ఇంటిపైన దాడులు చేశారు. కొంతమంది ఎమ్మెల్యేని రోడ్ల మీద పరిగెత్తించారు. బలం, బలగం ఉన్నచోట ఓటర్లని సైతం బెదిరించి, భయపెట్టే ప్రయత్నం చేశారు. ఈ సంఘటనలు అన్ని కూడా సినిమాటిక్ స్టైల్ లో ఉండటం విశేషం. సోషల్ మీడియాలో కూడా ఏపీ ఎన్నికలే ట్రెండింగ్ లో ఉన్నాయి. అంతలా దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు ఇంపాక్ట్ క్రియేట్ చేశాయని చెప్పొచ్చు.

## తెలంగాణ నేతలకు కత్తి మీద సామే..

హైదరాబాద్,తెలంగాణ బీజేపీ నేతలకు ఈ ఎన్నికలు కఠిన పరీక్ష. తెలంగాణ పై పార్టీ అధినాయకత్వం ఎన్నో హోప్ పెట్టుకుంది. గత ఎన్నికల్లోనే నాలుగు పార్లమెంటు నియోజకవర్గాల్లో విజయం సాధించింది. గత అసెంబ్లీలో కేవలం ఒక నియోజకవర్గం నుంచే కమలం పార్టీ గెలిచింది. కానీ ఈసారి అలా కాదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో విజయం. తెలంగాణలో మూడో అతి పెద్ద పార్టీగా అవతరించింది. కొంచెం కష్టపడితే ఇక్కడ గెలవడం సులువని భావించిన అగ్రనేతలు ఎక్కువ సార్లు ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నుంచి అమిత్ షా, కేంద్రమంత్రులందరూ తెలంగాణలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇప్పుడు ఎన్నికలు ముగిశాయి. ఇక ఫలితాల కోసం మరో ఇరవై రోజులు వెయిట్ చేయాలి. తెలంగాణలో పదిహేడు పార్లమెంటు నియోజకవర్గాలున్నాయి. దక్షిణ భారతదేశంలో కర్ణాటక తర్వాత అత్యధిక స్థానాలు గెలుచుకునేది తెలంగాణలో మాత్రమేనని నమ్మకం. అందుకే ఇక్కడ నేతలకు గత కొన్నేళ్లుగా పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డిని నియమించారు. రాజ్యసభ సభ్యుడిగా లక్ష్మణ్ ను ఎంపిక చేశారు. అంతేకాదు ఇంద్రసేనారెడ్డి, దత్తాత్రేయలకు గవర్నర్ గిరీ లభించింది. ఇన్ని పదవులు ఇచ్చింది పార్టీని మరింత బలోపేతం చేయడం కోసమేనన్నది అందరికీ తెలుసు. అందుకే ఈసారి ఎక్స్‌పెక్టేషన్స్ తెలంగాణపై ఎక్కువగా ఉన్నాయి. కనీసం ఎనిమిది నుంచి పది స్థానాల్లో గెలవాలన్న లక్ష్యాన్ని నేతలకు నిర్దేశించారు. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తే రానున్న కాలంలో తెలంగాణ నుంచి మరింత మందికి పదవులు దక్కే అవకాశం ఉందని ఇప్పటికే సంకేతాలు పంపిన కేంద్ర నాయకత్వం పార్టీ నాయకులకు ఆహ్వానం పలుకుతూ స్వీట్ వార్నింగ్ ఇస్తూనే ఉంది. గత ఎన్నికల్లో గెలిచిన స్థానాలతో పాటు స్థానాలు కమలం ఖాతాలో పడాలని ఈసారి ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఎక్కువగా




టిక్కెట్లు కూడా కేటాయించారు. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులను ఎంపిక చేశారు. ఆర్థికంగా, సామాజికంగా కాకుండా ఓటు బ్యాంకును పెంచుకునే విధంగా హైదరాబాద్ నియోజకవర్గంలోనూ ఈసారి విలక్షణమైన వారిని ఎంపిక చేసింది. ఏపీలో కూటమితో ఉన్నా.... పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కూటమిలో కలసినా అక్కడ ఆరు పార్లమెంటు నియోజకవర్గాల్లోనే పోటీకి దిగింది. అక్కడ కంటే తెలంగాణలో ఎక్కువ స్థానాలు గెలవాలన్నది పార్టీ అగ్రనేతల లక్ష్యం. ఎందుకంటే అక్కడ కూటమితో ఉండటంతో గెలిచినా పార్టీ బలం సాధ్యం కాదు. అందుకే తెలంగాణలో టీడీపీతో కానీ, జనసేనతో కానీ పోటీ చేయకుండా ఒంటరిగానే పోటీకి దిగింది. అదే ఇప్పుడు తెలంగాణ నేతలకు అసలు సమస్యగా మారింది. ఎక్కువ స్థానాలు గెలుచుకోకపోతే ఇక్కడి నేతలను ఖచ్చితంగా పార్టీ నాయకత్వం పక్కన పెడుతుందన్న ప్రచారం జరుగుతుందని అందరిలోనూ అదే టెన్షన్. మరి చివరకు తెలంగాణ నేతలు ఏ మేరకు సక్సెస్ అవుతారన్నది చూడాల్సి ఉంది. మరో ఇరవై రోజులు మాత్రమే రిలీఫ్. ఫలితాలు వచ్చిన తర్వాత కానీ అసలు విషయం తెలియదు.

## సంపాదకీయం

బుధవారం 15-05-2024

# ఎన్నికల సంస్కరణలు తక్షణావశ్యకం !

దేశవ్యాప్తంగా నాలుగోవిడత ఎన్నికలు ఉత్సాహంగా సాగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎన్నికలతో పాటు, ఏపిలో అసెంబ్లీ ఎన్నికలకు ఓటేసేందుకు ప్రజలు బారులు తీరారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రజలు ఓటేసేందుకు సొంతూళ్లకు వెళ్లడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. అయినా ఓటర్లు ఇంకా ఇల్లు విడిచి బయటకు రావాడానికి వెనకాడడం సహించరాని నేరంగా పరిగణించాలి. ఓటర్లు అంతా నూటికినూరు శాతం కాకున్నా కనీసం 90శాతం మంది ఓటేస్తేనే ప్రజల పూర్తి అభిప్రాయం తెలుస్తుంది. ఇందుకోసం కఠిన చట్టాలను తీసుకుని రావాలి. ఓటేయడం ఖచ్చితం చేయాల్సిన ఆగత్యం వరుస ఎన్నికల్లో ఓటింగ్ శాతాలను బట్టి తెలుస్తోంది. ఇప్పటికే మూడుదశల్లో ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికల్లో కూడా 70శాతం పోలింగ్ కూడా నమోదు కాలేదు. నాలుగో విడత కూడా మందకొడిగానే పూర్తి కావచ్చింది. ప్రజలు ఎవరికి అధికారం కట్టబెట్టాలో తీర్పునిచ్చారు. మరో మూడు విడుతల్లో జూన్ 1 వరకు ఎన్నికలు జరుగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెల్లడితో ఎవరు అధికారంలోకి రాబోతున్నారో తేలనుంది. ఈ మూడు విడతల్లో అయినా మరింత ఉత్సాహంగా ఓటేసేలా ప్రజలు ముందుకు రావాలి. ఇకపోతే ఎన్నికల చట్టంలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఇన్నేళ్లుగా వస్తున్న ఓట్ల పండగలను బట్టి గమనించవచ్చు. ప్రధానంగా పటిష్టమైన ఓటురాకార్డు..పర్మినెంట్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలి. మనిషి మరణించేవారకు ఓటును ఆధార్, పాన్‌లాగా దాచుకునేలా పటిష్టం చేయాలి. అలాగే ఓటు వేయడం అన్నది విధిగా చేయాలి. ఇంట్లో కూర్చుని ఓటేయకపోవడాన్ని నేరంగా పరిగణించాలి. ఈ రెండూ చేస్తే కొంత మార్పు రావచ్చు. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రలోభాలను అరికట్టాలి. డబ్బుల పంపిణీ, గిఫ్టుల పంపిణీ చేస్తే పార్టీల గుర్తు రద్దు చేసేలా చేయాలి. అట్టహాసంగా సభలు పెట్టే దానిని కూడా నియంత్రించాలి. సోషల్ మీడియా, టివి రంగం అందుబాటులోకి వచ్చింది కనుక ప్రచారం పరిమితం చేయాలి. జనాలను అదేపనిగా లక్షల సంఖ్యలో తరలించి భారీ బహిరంగ సభలను నిర్వహించే పద్ధతిని నిర్మూలించగలగాలి. ఎన్నికలను రాజకీయ పార్టీలు ఖరీదైనవిగా చేస్తూ పోతున్నాయి. సామాన్యులు పోటీ చేయకుండా అడ్డుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నేరస్థులు, గుండాలు, డబ్బున్న వారు మాత్రమే పోటీ చేయగలుగుతున్నారు. ఇకపోతే జనాభా నియంత్రణ కూడా ఇందులో జోడించాలి. అత్యధిక మందిని కంటున్న వారిపై ఆంక్షలు పెట్టాలి. అలాంటివారు పోటీచేయకుండా, ఓటేయకుండా చేయాలి. ఎన్నికల సంస్కరణలపై కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం చర్చించాలి. పటిష్టమైన ఎన్నికల విధానం రావాలి. అలా వచ్చిన తరవాత ఎన్నికైన వారు ప్రజాస్వామ్య బద్దంగా నడుచుకునేలా మన వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఈ క్రమంలో ఇప్పటికైనా పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యయుతంగా చర్చలకు అవకాశం రావాలి. ప్రధానంగా కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. కేంద్ర,రాష్ట్రాల్లో ఏ పార్టీ ప్రభుత్వాలు ఉన్నా ప్రజాస్వామ్యం దెబ్బతినరాదు. ప్రజల తీర్పును అపహాస్యం చేయరాదు. ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాపాడడంతో పాటు సంబంధాలను బలపర్చాలి. కేంద్ర,రాష్ట్ర సంబంధాలు, సమాఖ్య వ్యవస్థపై జరుగుతున్న దాడి, గవర్నర్ వ్యవస్థ ద్వారా కేంద్రం పెత్తనం చెలాయించేలా చేస్తున్న ప్రయత్నాల ను అడ్డుకునేలా చట్టాలు రావాలి. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఈ అంశాలపై చర్చ చేయాలి. ప్రాంతీయపార్టీలు ఇవే అంశాలపై ఆందోళన చెందుతున్నాయి. దీనిపై ఉమ్మడిగా పోరాడాలన్న ప్రయత్నాలు వ్యక్తం అవుతున్నా సంఘటితం కాలేకపోతున్నాయి. ప్రాంతీయ పార్టీల మధ్య సంఘటితం కావాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సిఎంలు ఏకాభి ప్రాయానికి రావాల్సి ఉంది. నిజానికి గవర్నర్ వ్యవస్థను కాంగ్రెస్ బాగా భ్రష్టు పట్టించింది. దీనిని రద్దు చేయాలన్న అభిప్రాయం ఉంది. రాజకీయపార్టీలు ముందుగా ఈ విషయంలో చర్చచేయాల్సి ఉంది. మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలుగా విభజించారు. పంచాయత్‌రాజ్ చట్టం ఆమోదించిన తర్వాత, స్థానిక స్వపరిపాలన సంస్థలకు హక్కులు ఇవ్వబడ్డాయి. వాటికి అధికారాలు కేటాయించబడ్డాయి. గ్రామాలు అభివృద్ధి చెందాలి. గ్రామాల అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుంది. దేశంలోని గ్రామాలు, రాష్ట్రాల అధికారాలను నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న తీరు సరికాది. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. కేంద్రం తరచూ రాజ్యాంగం నిర్వచించిన అధికార పరిధిని ఉల్లంఘిస్తోంది. కేంద్ర తన పరిధిని విస్తరించే క్రమంలో రాష్ట్రాల అధికారాలను ఆక్రమించాలని చూస్తోంది. ఇది కాంగ్రెస్ హయాంలోనూ జరిగింది. ఇప్పుడు మోడీ హయాంలో నిత్యం జరుగుతోంది. నిజానికి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు బలహీనపడ్డాయి. అందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రభుత్వమే కారణమని చెప్పుకోవాలి. రాజ్యకాంక్ష విస్తరణతో రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు. జాతీయ విధానాలను తుంగలో తొక్కారు. రాష్ట్రాలన్ని కలిస్తేనే దేశం అవుతుంది. అలాంటి రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రతి దానికీ బిచ్చం ఎత్తుకునేలా పరిస్థితి తీసుకుని వచ్చారు. అలాగే రాష్ట్రాలు, స్థానిక సంస్థలను లొంగదీసుకునే ఉద్దేశ్యంతో వాటిని నిర్వీర్యం చేస్తున్నారు. కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకి రావాల్సిన నిధులు సక్రమంగా విడుదల కావాలి. ఏ పనులకు కేటాయించిన నిధులు అవి పూర్తి చేసేలా చూడాలి. రానున్న కొత్త ప్రభుత్వం రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని పార్లమెంట్ వేదికగా అన్ని అంశాలు చర్చించాలి. రాష్ట్రాలు లేవనెత్తే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పార్లమెంటులో చట్టాలను ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించుకుంటున్న తీరు గత పదేళ్లుగా చూస్తున్నాం. ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాల్లో రాజ్‌భవన్ ద్వారా సమాంతర ప్రభుత్వాన్ని నడపాలని చూసారు. ఇలా ప్రతి అంశాన్ని చర్చించి అందుకు అనుగుణంగా మన ఎన్నికల సంఘాన్ని ,రాజ్యాంగాన్ని బలోపేతం చేసి భారత ప్రజాస్వామ్యాన్ని ఆదర్శంగా నిలపాలి.

# ప్రాధాన్యతలు మారకుంటే అధోగతే

న్యూఢిల్లీ,ఇది పద్దెనిమిదో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల సమయం. 'మేం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇదిగో! ఇది చేస్తాం, ఇవిగో! ఇవే మా ప్రాధాన్యతలు, ప్రాథమ్యాలు' అంటూ రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలను ఏకరువు పెట్టడం మనం చూస్తున్నాం. మంచిదే, ఏం చేస్తారో చెప్పడం రాజకీయ పార్టీల ధర్మం. అధికార పీఠం ఎక్కగానే చెప్పింది చెప్పినట్టే చేసి చూపడం పార్టీల నైతికత. ఏం చేస్తారో తెలుసుకోవడం పౌరుల కనీస హక్కు. చెప్పిందే చేసినపుడు మెచ్చుకోవడం, తిరిగి ఎన్నుకోవడం ప్రజలకు ఉండాల్సిన కృతజ్ఞత. చెప్పిందే ధర్మంగా చేసే ప్రభుత్వాలున్నప్పుడు, చేసిన మంచిని ఆస్వాదించే ప్రజలున్నప్పుడు ప్రజాస్వామ్యంలో అంతకంటే సుగుణం ఏముంటది? కానీ, అవసరానికి అడుగడుగు దండాలు, అక్కర తీరగానే తీరొక్క గండాలు చందంగా సాగిన క్షుద్ర రాజకీయ క్రీడలెన్నిటినో దేశం చవిచూసింది. ప్రజలు తమకున్న కొద్దిపాటి ప్రజాస్వామిక చైతన్యస్థాయి స్థాయికి చేరుకునే ప్రభుత్వాలు పరిపాలనలో ఏయే అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నాయో అందుకే గమనిస్తున్నారు. ఒకవేళ ప్రజలు తమకున్న కొద్దిపాటి చైతన్యస్థాయిని ప్రదర్శించలేనపుడు ప్రజలకు వెన్నంటి ఉండాల్సిన బాధ్యత సమాజంలోని మేధో బృందాలు, మేధో సమూహాలది. ఫలానా పథకాలు, కార్యక్రమాలు మీకు చాలా ముఖ్యం అంటూ ప్రజలకు విశదపరుస్తూ, ప్రభుత్వాలకూ సూచనలు, సలహాలు ఇచ్చే మేధో బృందాన్ని అభివృద్ధి చేసిన దేశాల్లో 'థింక్ ట్యాంక్(థింక్ ట్యాంక్)' అంటారు. ఈ థింక్ ట్యాంక్ ఇచ్చే సూచనలు, సలహాలనే యూరోపు, అమెరికాలో ప్రధానులు, అధ్యక్షులు సైతం వింటూ నిర్ణయాలు తీసుకుంటారు. నిజానికి క్షేత్రస్థాయి అనుభవమున్న కొద్దిమంది నాయకులను మినహాయిస్తే ప్రజల అవసరాలు ఏమిటి? ఎట్లా వాటిని సాధించాలంటే దానిపైన రాజకీయ పార్టీల కంటే మేధావులకే బాగా తెలుస్తుంది. ఉదాహరణకు Hollis B.Chenry (1918–1994) అనే పెద్దాయన్నే తీసుకుందాం. ఈయన హార్వర్డ్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు, అభివృద్ధి ఆర్థిక శాస్త్రవేత్త. ప్రపంచ బ్యాంకు చీఫ్ ఎకనమిస్ట్‌గా పని చేశాడు. ఈయన తన సహచరులు కలసి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో సాధారణ ఆర్థిక నమూనాలను, నిర్మాణాత్మక మార్పులను గుర్తించడానికి పలు విధాల ప్రయత్నించారు. ముఖ్యంగా పేదరికం, అసమానతల నిర్మూలనకు 1970ల లో హెన్స్ సింగర్ చెప్పిన 'అభివృద్ధి నుండి వచ్చే ఆదాయాన్ని పేదల ఆస్తులుగా (విద్య) పెంచడం ద్వారా పేదరికాన్ని త్వరిత గతిన తగ్గించడానికి వచ్చుననే ప్రతిపాదనను అధ్యయనం చేసి 'వృద్ధి పునః పంపిణీ (%=వఎఅఱ్ తీఱఎబ్ఱశీఅ శీట +తీశీష్ట్ర%)' గ్రంథంతో సమాజంలోని మార్పులకు సంబంధించిన గుణాత్మకంగా వివరించబడింది. మన ఆర్థికవేత్త మాంటెక్ సింగ్ అహ్లూవాలియా ప్రొఫెసర్ చెనరీ అనుయాయుడే. ప్రజల అవసరాల విషయంలో పార్టీలది, మేధావులది ప్రజాకోణం అయినపుడు ఇబ్బంది లేదు. కాకపోతే పార్టీలది రాజకీయ కోణం, ఎన్నికల కోణం కావడమే బాధాకరం. ఇందులో సాంప్రదాయ పార్టీలది, ప్రగతిశీల పార్టీలది మీకు దృక్కోణం. సెక్యులర్, నాన్ సెక్యులర్ పార్టీలది విరుద్ధ మార్గం. ఇక్కడ మేధో బృందాల (థింక్ ట్యాంక్స్) అవసరం దేశానికి ఎంతో ఉంది. సమాజంలో ఏ పొరలో ఏ సమస్య కాకుండా ఎంత కాలం ఏ మేరకు తిష్ఠ వేసి ఉందో, రూపుమాపేందుకు ఏ సమస్యకు ఏ పథకం, ప్రణాళికలు అవసరమో, నినాదప్రాయంగా 'సమ్మిళిత అభివృద్ధి'కి ఏ పనులను ప్రాధాన్యతనివ్వాలని ఎట్లా చేయాలానో మేధావులు, వాస్తవాలు చెపుతారు. ప్రజల్లో పేరు ప్రఖ్యాతులుంటాయి, పార్టీల్లో బలం పలుకుబడి ఉండవు. అందుకే పార్లమెంటరీ వ్యవస్థలో మన సభలను ఏర్పరచారు. మొదట్లో మేధావులను ఆయా పార్టీలు నామినేట్ చేసేవి. మేధో చర్చలు ఎగువ సభల్లో జరిగేవి. పెద్దల సభకు పిన్నలు, అచ్చు రాజకీయ నాయకుల ప్రవేశానికి ఇప్పుడు మేధో చర్చలు కరువైనాయి. ఇక ప్రాథమ్యాలు, ప్రాధాన్యతల విషయానికొస్తే, ప్రాథమ్యాలు, ప్రాధాన్యతలను నిర్ణయించుకోవడం ద్వారా ప్రభుత్వాలు పరధ్యానంలోకి వెళ్లవు. అనవసరమైన పనులలో చిక్కుకోకుండా నివారిస్తాయి, తద్వారా లక్ష్యాలను మరింత సమర్థవంతంగా, ప్రభావవంతంగా సాధించడానికి వీలు కల్పిస్తుంది. ప్రాధాన్యతలను నిర్దేశించుకోవడం అనేది అడ్డంకులను అధిగమించడానికి, సవాళ్లను ఎదుర్కొనేందుకు స్థిరంగా ఉండటానికి కూడా సహాయపడుతుందంటారు సామాజికవేత్తలు. ఆలోచనలనూ, తాత్త్వికతలనూ అందించే మేధావులు థింక్ ట్యాంక్, ఫ్యాక్ట్ ట్యాంక్ అయితే, అనుకున్నవీ ప్రజలకు అవసరమైనవి అమలు పరచే 'యాక్ట్ ట్యాంక్' దేశాభివృద్ధికి ఎప్పుడూ అవసరం, ఇప్పుడు మరీ అవసరం. ప్రజాస్వామ్యంలో రాజకీయ పక్షాలు వేటికవి విలక్షణంగా మేనిఫెస్టోలతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. అధికారం కట్టబెట్టినపుడు ఎవరెం చేశారన్నది ప్రజల అనుభవంలో ఉంది. ఇప్పుడు దేశం ముందున్న సమస్యలేమిటి? వేటికి ప్రాధాన్యత ఇస్తారు? అంతర్జాతీయంగా ఏ విధానాలను



అవలంబించడం ద్వారా దేశ ప్రతిష్ఠ ఇనుమడిస్తుందో కూడా పౌరులు ఆలోచిస్తారు, ఆలోచించాలి. ఆ మేరకే ఓటర్లుగా తమ వివేకాన్ని ప్రదర్శించారు, ప్రదర్శించాలి. ఇదిట్లా ఉంటే సమాజాభివృద్ధి శ్రేయస్సు లక్ష్యంగా పని చేసే వివిధ ఎన్‌పిఒ (%చీశీఅ్రాతీశీటఱ్ వాతీస్త్రుఅఱయ్ఱశీఅ%) లను, స్వచ్ఛంద సంస్థలను కూడా థింక్ ట్యాంక్‌లుగా పరిగణించాలి. ఇప్పుడు ముంబై కేంద్రంగా నడుస్తున్న స్వచ్ఛంద సంస్థల్లో '%శా=×జజు% (పీపుల్ రీసెర్చ్ ఆఫ్ ఇండియన్ కన్స్యూమర్ ఎకానమీ)' ఒకటి. దేశ ఆర్థిక విషయాలపై లోతైన సమీక్షలను, సమగ్ర 'ప్రైస్' అందిస్తుంది. ప్రధానంగా దేశానికి సంబంధించిన వస్తువులు తాజా సముపార్జన (సంపాదన), ఖర్చు (వ్యయం), పొదుపు (పొదుపు), జీవనం (జీవితాలు) సమాలోచన (ఆలోచన), అనుబంధాలు అనుసరణలు ( యాక్సెస్‌లు)ను నివేదికల ద్వారా బహిర్గతం చేస్తుంది. మరి, ఇప్పుడు లోక్‌సభ ఫలితాల తర్వాత ఏ పక్షానికి మెజార్టీ అధికారం చేపట్టింది, వాళ్ల ముందు ఎంత పెద్ద పనుల చిత్తా ఉన్నా దేనికి ప్రాధాన్యత ఇవ్వాలో కూడా తన వంతు బాధ్యతగా 'ప్రైస్' ముందుగానే సూచించింది. అయితే ఏ అంశాలనైనా ప్రాధాన్యత గుర్తించేటప్పుడు '8%=%'లు (ప్రతిబింబించండి, మళ్లీ ప్రతిబింబించండి, సమీక్షించండి, ర్యాంక్ చేయండి, రిఫైన్ చేయండి, సమీక్షించండి, పునఃపరిశీలించండి, మరింత మెరుగుపరచండి)లను తీసుకోవాలంటాడు జెరెమీ గాడ్విన్. అనుకున్న అంశాలకు నిజంగా ప్రాధాన్యత లభించి దశను ముందుగానే పరికల్పన (పరికల్పనలు)లో – ప్రతిబింబంగా, తిరిగి ప్రతిబింబంగా ఊహించి సమీక్షించుకొని, దానిని స్థాయినిచ్చుకొని, శుద్ధపరచుకొని, సమీక్షించుకొని, పునఃపరిశీలించి, మరింత మెరుగుపరచుకొని పరిశీలించి నిర్ధారించుకున్న మీదటనే విషయాలకు ప్రాథమ్య క్రమం 8%=%లు చెబుతున్నాయి. ప్రపంచపటం మీద మనది యువక దేశమని జబ్బలు చరచుకుంటున్నా ఇది నినాదానికి, ఒక స్థాయి ప్రేరణకే పనికొచ్చేది. దేశంలో 42 కోట్ల మంది యువత ఉండగా, గ్రామాల్లో 26 కోట్ల 80 లక్షల మంది, పట్టణాల్లో 15 కోట్ల 20 లక్షల మంది యువత ఉన్నారు. యువత ప్రతిభా నైపుణ్యాలే ప్రస్తుతానికైనా భవిషత్తులోనైనా దేశానికి మంచి వనరు. పార్టీలేవైనా ఒక్క దాన్ని మించి ఒకటి జనకర్షక పథకాలకే మొగ్గు చూపుతున్న నేపథ్యంలో యువత శక్తియుక్తులను వెలికితీస్తే ప్రభుత్వాలు కొన్ని మాత్రమే, వాటి ప్రయత్నాలు కొంత మేరకే. సర్వీస్ అంతా ఆదివాసీ, గ్రామీణ ప్రాంతాల్లో పని చేసిన అధ్యాపకుడిగా యధార్థమే చెప్పాల్సి వస్తే గ్రామీణ యువతకు అందుతున్న విద్య, ఉపాధి, నైపుణ్య శిక్షణ, ప్రోత్సాహం సరిపోయేటంతటివి ఎంతమాత్రం కావని చెప్పగలను. అట్లాగని పట్టణ యువత అంతా పెద్ద పెద్ద చదువుల్లో తలమునకలైనారని కాదు, అర్బన్ లేబర్‌గా మాత్రమే నగర యువత బతుకీడుస్తున్నారు. దేశ ప్రగతి నిజమైన వేగం పుంజుకోవాలంటే రానున్న కేంద్ర ప్రభుత్వం, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు 'ప్రైస్' తనవంతుగా తగు ప్రాథమ్యాలను సూచించింది. 'నైపుణ్యంతో కూడిన వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడం కోసం అందరికీ నాణ్యమైన విద్యను అందించడం, వస్తువుల సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా చూడడం, వైద్యసేవలను నిధులు సమకూర్చడం, మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థిక తోడ్పాటును అనుసంధానించడం, జనాభాకు తగ్గట్టుగా ఉద్యోగ కల్పనకు పూనుకోవడం, అభివృద్ధిని పెంచి అసమానతలను తగ్గించడం' అనే సామాజిక భద్రత 'ఈ ఆరు ప్రాథమ్యాలతో పాటు' ప్రైస్' ఘోషించింది. ఈ ఆరు ప్రాథమ్యాల్లో మొదటి అంశంగా 'నాణ్యమైన విద్య' ఉండటం చూస్తే దేశ భవిష్యత్తుకు విద్య ఎంతటి కీలకరంగమో తెలుస్తుంది. మనం అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగంలో పనిచేస్తున్నందుకు ఉపాధ్యాయుల అందరం గర్వపడటం, మనవంతుగా విద్యా నైపుణ్యానికి కృషి చేద్దాం. ఈ సందర్భంలో తమ సంస్థ గుర్తింపు పొందిన దేశం ప్రాథమ్యాల ఆమోదకుడు కాకుండా, తాము జాతి ముందున్న ఆరు ప్రాథమ్యాలకు కట్టుబడి ప్రభుత్వాలు పని చేయనట్లైతే అధోగతిపాలే అంటున్న 'ప్రైస్' ఎం.డి & సిఐఒ రాజేష్ శుక్లాను అందరం అభినందించి తీరవలసిందే.

# అందుకే సీఎం రేవంత్ ప్రచారానికి వెళ్లలేదా..?



హైదరాబాద్,తెలంగాణలో మెజార్టీ ఎంపీ స్థానాలు దక్కించుకోవాలని అధికార కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. పార్టీకి విజయావకాశాలు బలంగా ఉన్నాయనుకున్న చోట తక్కువ సంఖ్యలో, గట్టిపోటీ ఉందనుకున్న ఎంపీ స్థానాల్లో ఎక్కువ ప్రచార సభలు నిర్వహించింది. ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకా, ఖర్గే, సహా స్టార్ క్యాంపెయినర్‌గా సీఎం రేవంత్‌రెడ్డి సభల్లో పాల్గొన్నారు. అయితే రాష్ట్రంలో 17 నియోజకవర్గాలు ఉండగా.. 16 స్థానాల్లో సీఎం లేదా అగ్రనేతలు ప్రచారం చేశారు. ఒక్క స్థానంలో మాత్రం స్థానిక నేతలే అన్నీ తామై ప్రచారం నిర్వహించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ అదే రిజల్ట్ పార్లమెంట్ ఎన్నికల్లోనూ రిపీట్ చేయాలని భావిస్తోంది. అందుకు వ్యూహాత్మకంగా పావులు కదిపింది. బలమైన అభ్యర్థులను బరిలోకి దింపింది. సీఎం రేవంత్ రెడ్డి అన్నీ తానై.. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీ బహిరంగ సభలు, రోడ్ షోలు, స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు, సుడిగాలి పర్యటనలతో మొత్తం 16 పార్లమెంట్ స్థానాల్లో 49 చోట్ల రేవంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజల్ని కోరారు. అయితే తెలంగాణలో మొత్తం 17 లోక్ సభ స్థానాలు ఉండగా.. ఓ నియోజకవర్గంలో మాత్రం ఆయన కాలు పెట్టలేదు. ఆయనే కాదు మిగతా నియోజకవర్గాల్లో పార్టీ అగ్రనేతలు, రాహుల్, ప్రియాంక, ఖర్గే వంటి నేతలు ప్రచారం చేసినా.. ఆ స్థానంలో మాత్రం జిల్లా మంత్రులే అన్నీ తామై ప్రచారం నిర్వహించారు. అదే నల్గొండ లోక్‌సభ స్థానం. ఇక్కడ పార్టీ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి కుమారుడు కుందూరు రఘువీర్‌రెడ్డి పోటీచేస్తుండగా.. అగ్రనేతలు అక్కడకు ప్రచారానికి వెళ్లలేదు. నల్గొండ నియోజకవర్గంలో పార్టీకి విజయావకాశాలున్నాయని తొలి నుంచి కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. కాంగ్రెస్‌కు ఈ స్థానం కంచుకోట అని చెబుతున్నారు. దీంతో నల్గొండలో సీఎం రేవంత్ సహా అగ్రనేతల సభలేవీ పెట్టలేదు. ఆ నియోజకవర్గానికి ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అదే జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి అన్నీ తామై ప్రచారం నిర్వహించారు. ఇక కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తామని భావిస్తున్న ఖమ్మం, మహబూబాబాద్, భువనగిరి నియోజకవర్గాల్లోనూ సీఎం రేవంత్ ఒక్కో సభలో మాత్రమే సీఎం ప్రసంగించారు. ఖమ్మంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రచారం నిర్వహించారు. పార్టీకి విజయావకాశాలు బలంగా ఉన్నాయనుకున్న చోట తక్కువ సంఖ్యలో, గట్టిపోటీ ఉందనుకున్న స్థానాల్లో ఎక్కువ ప్రచార సభలు నిర్వహించారు రేవంత్. అత్యధికంగా మల్కాజిగిరిలో 9, మహబూబ్‌నగర్, చేవెళ్ల పార్లమెంట్ స్థానాల్లో 7 చొప్పున సభల్లో సీఎం ప్రసంగించారు.

### పోలింగ్ బహిష్కరించిన గ్రామాలు

హైదరాబాద్, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుంది. ఆ క్రమంలో ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. అయితే రాష్ట్రంలోని పలు గ్రామాల ప్రజలు సోమవారం జరుగుతున్న పోలింగ్‌ను బహిష్కరించారు. తమ గ్రామ సమస్యలు పరిష్కరించడం లేదంటూ.. ఆ యా గ్రామాల ప్రజలు పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. నాగర్ కర్నూలు మండలంలోని బల్మూర్‌లో మైనింగ్‌కి ప్రభుత్వం ఇచ్చిన

# ముక్తిమార్గం .. చార్‌దామ్ యాత్ర

న్యూఢిల్లీ, మనదేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గల గంగోత్రి, యమునోత్రి, కేదారనాథ్, బద్రీనాథ్‌లను కలిపి చార్ ధామ్ అని పిలుస్తారు. ఈ ఏడాది మే10 అక్షయ తృతీయ రోజున చార్‌ధామ్ యాత్ర మొదలైంది. లక్షలాదిమంది హిందువులు ఈ యాత్రలో పాల్గొంటున్నారు. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జననమరణ చక్రభ్రమణం నుంచి విముక్తి దొరకుతుందని నమ్మకం. కేదార్ నాథ్ జ్యోతిర్లింగ దర్శనం తర్వాత స్వామివారి అభిషేక జలం స్వీకరించిన భక్తులకు తప్పక మోక్షం సంప్రాప్తిస్తుందని చెప్తారు. బద్రీనాథ్ దామ్ సందర్శన చేసిన వారు తిరిగి గర్భప్రవేశం చెయ్యడని, ముక్తిని పొందుతాడని శాస్త్రం చెబుతోంది. చార్‌ధామ్ ప్రయాణం వెనుకున్న కారణాలు, ఈ యాత్ర ప్రాశస్త్యం కారణంగా ప్రజలు చార్‌ధామ్ యాత్రకు ఆసక్తి చూపుతారు. ఈ యాత్ర చేయడం వల్ల జీవితానికి ఎన్నో ఆధ్యాత్మిక ప్రయోజనాలు లభిస్తాయని ప్రశస్తి. పరమాత్ముడితో అనుసంధానం చేసే యాత్రే చార్‌ధామ్ యాత్ర. తీర్థయాత్ర చేసే సంకల్పం చేశారంటేనే ఎక్కడో సాత్వికత ఉందని అర్థం. చార్ ధామ్ ఒక సుదీర్ఘ తీర్థయాత్ర. ఈ యాత్ర ఆసాంతం మనసు ఒక పవిత్ర భావనతో ఉంటుంది. ఫలితంగా సానుకూల శక్తులను ఆకర్షించగలుగుతారు. ఈ యాత్ర జీవిత లక్ష్యాలను అర్థం చేసుకోవడంలో మీకు ఎంతో తొడ్పడుతుంది. నిజానికి ఈ యాత్ర జీవన యానానికి ఒక మార్గదర్శనం వంటిది. చార్‌ధామ్ యాత్ర చేసిన వారికి జన్మజన్మలుగా వెంటాడుతున్న పాపాలు ప్రక్షాళన అవుతాయని విశ్వాసం. తెలిసీ తెలియక చేసిన అన్ని తప్పులకు ఈ యాత్ర ద్వారా మన్నింపు దొరుకుతుందని నమ్మకం. చార్ ధామ్ యాత్ర చేసి వచ్చిన వారు మరింత జాగరూకతతో ఇక జీవితంలో పాపాలు చెయ్యకుండా జీవించాల్సి ఉంటుందని నమ్ముతారు. చార్‌ధామ్ లో కేవలం దైవదర్శనం మాత్రమే కాదు, ప్రకృతిలో లీనమైన భగవద్దర్శనం జరుగుతుంది. గంగోత్రి, యమునోత్రి, కేదార్ నాథ్, బద్రీనాథ్ లలోని ప్రకృతి అందాలు ఒక అద్భుతమైన అనుభూతి ఇస్తుంది. చార్‌ధామ్ యాత్ర శరీరానికి అరోగ్యాన్ని ప్రసాధిస్తుంది. ఆయుశ్శును పెంచుతుంది. చార్‌ధామ్ యాత్ర చాలా కష్టాలకోర్చి చెయ్యవలసిన యాత్ర. ఇక్కడి వాతావరణం చాలా స్వచ్ఛంగా ఉంటుంది. పర్యావరణం కాలుష్యరహితంగా ఉంటుంది. భక్తి మనసును శుద్ధి చేస్తే అక్కడి పర్యావరణం నీళ్లు శరీరాన్ని శుద్ధి చేస్తుంది. హిందూ సంస్కృతిపై అవగాహన కోసం చాలా మంది విదేశీయులు ఈ యాత్ర కోసం మనదేశానికి వస్తుంటారు. అక్కడి ప్రజల జీవన విధానం, వారు ధరించే దుస్తులు, ఇతర నమ్మకాల గురించి తెలుసుకుంటారు. అక్కడి సమాజానికి దగ్గరగా మసలడం ద్వారా, సంస్కృతిని ఆకళింపు చేసుకోవడం ద్వారా సహజంగానే ప్రవర్తనలో పరివర్తనను స్వయంగా గుర్తించవచ్చు. ఈ పరివర్తన మన జీవితంలో గొప్ప మార్పుకు కారణం అవుతుంది.

# టార్గెట్ 200 సీట్లు !

న్యూఢిల్లీ,దేశంలో 2009 నాటి సీన్ ని రిపీట్ చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈసారి ఎలాగైనా 200 మ్యాజిక్ ఫిగర్ ని చేరుకోవాలని ఆ పార్టీ పట్టుదలగా ఉంది. గతంతో పోలిస్తే ఈసారి ఉత్తరాదిన మార్పు కనిపిస్తోందని కాంగ్రెస్ అంచనా కడుతోంది. ఈసారి బీజేపీకి ఉత్తరాదిన అంత సానుకూలత లేకపోవచ్చు అన్నదే కాంగ్రెస్ లెక్కగా ఉంది. యూపీలో ఎస్పీతో కాంగ్రెస్ జత కట్టింది. ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ అయితే తమ కూటమికి మొత్తం 80 సీట్లలో డెబ్భై దాకా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గతసారి ఎస్పీకి వచ్చినవి అయిదంటే అయిదే కావడం విశేషం. కానీ ఈసారి ఆయన పెద్ద నంబరే చెబుతున్నారు. గతసారి డెబ్భైకి పైగా బీజేపీ కైవశం చేసుకుంది. ఈసారి బీజేపీకి ఆ సంఖ్య బాగా తగ్గుతుంది అని అంటున్నారు. అదే టైం లో బీజేపీ పట్ల జనాలలో గతం కంటే మోజు తగ్గిందని కూఒడా అంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ యూపీలో సొంతంగా డబుల్ డిజిట్ నంబర్ ని తెచ్చుకోవాలని ఆశపడుతోంది. ఇక మరో వైపు చూస్తే కాంగ్రెస్ కి ఆశ ఉన్నది పంజాబ్ మీద అలాగే హర్యానా మీద. పంజాబ్ లో ఆప్ తో పొత్తులు ఉన్నాయి. దాంతో కొన్ని సీట్లు కాంగ్రెస్ ఖాతాలో పడనున్నాయని అంటున్నారు. హర్యానా బీజేపీలో సరిగ్గా ఎంపీ ఎన్నికల ముందే లుకలుకలు చోటు చేసుకోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అంటున్నారు. దాంతో కాంగ్రెస్ చూపు ఇక్కడ కూడా ఉంది. అలాగే గుజరాత్ విషయంలోనూ కాంగ్రెస్ ఆశలు ఎక్కువగా ఉన్నాయి. గత రెండు ఎన్నికల నుంచి 26కి 26 ఎంపీ సీట్లూ కాంగ్రెస్ గెలుచుకుంది. ఈసారి మాత్రం అలా కుదరదు అంటోంది అక్కడి రాజకీయం. బీజేపీ పట్ల అసంతృప్తి పేరుకుపోవడంతో ఈసారి క్లీన్ స్వీప్ కష్టమని అంటున్నారు. దాంతో కాంగ్రెస్ ఇక్కడ నాలుగు నుంచి అయిదు సీట్లు గెలుచుకునేందుకు చూస్తోంది. ఢిల్లీలో 2019లో బీజేపీ గెలిచింది. ఈసారి ఆప్ అధినేత కేజ్రీవాల్ ని జైలులో పెట్టడంతో ఆయనకు సానుభూతి ఉంది. అలాగే ఆప్ పట్ల జనంలో ఆదరణ ఉంది. ఆప్ తో జతకట్టిన కాంగ్రెస్ కి ఢిల్లీలో ఈసారి కాంగ్రెస్ కి మంచి రోజులు వస్తాయని అంటున్నారు. అలాగే మహారాష్ట్రలో ఎన్సీపీని శివసేనను చీల్చి బీజేపీ ప్రభుత్వం అయితే ఏర్పాటు చేసింది కానీ ఎన్నికల వేళ ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంటున్నారు. అక్కడ ఎన్సీపీ శివసేన కాంగ్రెస్ కూటమికి మెజారిటీ సీట్లు దక్కుతాయని అంటున్నారు. అలాగే బీహార్ లో కూడా ఆర్జేడీ కాంగ్రెస్ వామపక్షాలు బలంగా ఉన్నాయని అంటున్నారు. ఈసారి ఇండియా కూటమికి ఎక్కువ సీట్లు వస్తాయని భావిస్తున్నారు. ఇక మధ్యప్రదేశ్, రాజస్థాన్ లలో తమకు ఎంపీ సీట్లలో కొంత జనాలు కరుణిస్తారు అని కాంగ్రెస్ ఆశిస్తోంది. అలాగే పశ్చిమ బెంగాల్ మీద హోప్స్ పెట్టుకుంది. మొత్తంగా చూస్తే రెండు వందల ఎంపీ సీట్లు సొంతంగా గెలిస్తే ప్రభుత్వం తమదే అని కాంగ్రెస్ పెద్దలు ధీమాగా ఉన్నారు. 2009లో కాంగ్రెస్ 206 సీట్లు గెలుచుకుంది, ప్రభుత్వాన్ని మిత్రుల సాయాంతో ఏర్పాటు చేసింది. ఈసారి కూడా 200 సీట్లు గెలిస్తే చాలు మిత్రులకు వంద సీట్లు వస్తాయని మ్యాజిక్ ఫిగర్ ని దాటే నంబర్ ఉంటుందని భావిస్తఒంది. మొత్తం మీద చూస్తే కనుక కాంగ్రెస్ ఈసారి ప్రభుత్వం మీద భారీ ఆశలే పెట్టుకుంది.

# ఫుల్ హ్యాపీ !

అమరావతి,ఏపీలో సాగుతున్న పోలింగ్ సరళిని అటు అధికార వైసీపీ ఇటు విపక్ష టీడీపీ రెండూ ఫుల్ జోష్ తో ఆస్వాదిస్తున్నాయి. పోలింగ్ బాగా జరుగుతోంది అని రెండు వైపుల నుంచి నేతలు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కువగా జనాలు బారులు తీరి ఉండడం, ఉదయం నుంచే క్యూ లైన్లు పెద్దవిగా ఉండడంతో ఇదంతా తమకే పాజిటివ్ అని రెండు పార్టీల నేతలు చెప్పుకుని వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అయితే విదేశాల నుంచి కూడా వచ్చి ఏపీలో ఓటేసేందుకు పోటెత్తిన వారిని చూస్తూంటే మార్పు కోసం మంచి కోసం అంతా కలసి వస్తున్నారు అని అంటున్నారు. అదే విధంగా ఏపీ ప్రగతిపథంలో నడవాలని చెప్పి ఓటర్లు తమ బాధ్యతను గుర్తెరిగి ఓట్లేసేందుకు భారీగా తరలిరావడం మంచి పరిణామం అని బాబు అన్నారు. ఇక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అయితే ఓటర్లు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓట్లు వేయాలని ట్వీట్ చేశారు. సీనియర్ మంత్రులు బొత్స సత్యనారాయణ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలు భారీగా పోలింగ్

# మార్పులేని బిజెపి

న్యూఢిల్లీ,మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ పదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. మరోమారు అధికారం కోసం చెమటోడ్చిన మోడీ అన్నీ మంచి చేశామని చెపుతున్నారే తప్ప..విమర్శలపై సమీక్ష చేయడం లేదు. క్షేత్రస్థాయి పరిస్థితులు గమనించడం లేదు. అయితే ప్రజలు ఈ ఎన్నికల్లో ఏ మేరకు స్పందిస్తారన్నది ఆయా రాష్ట్రాల్లో ఉన్న సమస్యల ఆధారంగా తెలుస్తుంది. ప్రధానంగా ధరల పెరగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతుత్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ఇటీవలి పరిణామాలు కుటిల రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. బిజెపి లాంటి పార్టీ ఇలాంటి రాజకీయాలు చేయడం వల్ల సహజంగానే దానికున్న ఇమేజ్ కాస్తా కరిగిపోయేలా చేసింది. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు వచ్చింది. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. అవినీతి మరక అంటకుండా మోదీ దేశాన్ని పాలించారన్న ప్రశంసలు ఉన్నాయి. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. అవినీతి విషయంలో తనవైపు వేలెత్తి చూపే అవకాశం లేకుండా మోదీ జాగ్రత్తగా వ్యవహరించారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకున్నారు. అయితే పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. అనేక రాజకీయ నిర్ణయాల వల్ల ప్రధాని మోదీ నైతికత, నిబద్ధత ప్రశ్నార్థకంగా మారాయి. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటాయనడానికి ఇటీవలి పరిణామాలు ఉదాహరణగా చెప్పుకోవాలి. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే క్రమంలో చేస్తున్న పనులన్నీ దేశహితం కోసమేనని సరిపెట్టుకోలేం. అలాగే గతంలో మీరు చేయలేదా అని ఎదురుదాడి చేయడం ఇటీవల అలవాటయ్యింది. మిగతా నాయకులకు, మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ,షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడా లన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టిపోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు.ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనపైకి ఇంటెలిజెన్స్ బ్యూరో వంటి సంస్థలను ప్రయోగించి నానా ఇబ్బందులు పెట్టారు. సీబీఐ ద్వారా విచారణలు జరిపించారు. ఇప్పుడు కాంగ్రెస్ అడుగుజాడలలో అదే నరేంద్ర మోదీ, అవే ఏజెన్సీలను కాంగ్రెస్ నాయకుల మీదకు ప్రయోగిస్తున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది. మొత్తంగా బిజెపి కాంగ్రెస్‌కన్నా భిన్నంగా ఉండలేకపోతోంది.

# విప్లవంతోనే సమస్యల పరిష్కారం

న్యూఢిల్లీ: జూన్ 4న ఎన్నికల ఫలితాల అనంతరం బలహీనమైన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ మార్కండేయ కట్జు అన్నారు. ఆ సంకీర్ణానికి నరేంద్రమోదీ లేదా రాహుల్‌గాంధీ నాయకత్వం వహించే అవకాశాలు ఉన్నాయని అంచనా వేశారు. సదరు ప్రభుత్వం మొఘల్ కాలం తర్వాతి పరిస్థితులను జ్ఞప్తికి తెస్తుందని, అస్థిరపరిస్థితులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ మేరకు వీక్ మ్యాగజైన్‌కు ఆయన ఒక వ్యాసం రాశారు.సంకీర్ణానికి మోదీ నాయకత్వం వహించినా, రాహుల్ నాయకత్వం వహించినా దారిద్ర్యం, నిరుద్యోగిత, ఆకలి పెరిగిపోతుందని, వాటితోపాటే ధరల పెరుగుదల, ఆరోగ్య వ్యవస్థ పతనం కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. ప్రజాపోరాటాలతో ఒక బలమైన ప్రభుత్వం ఏర్పడేంత వరకూ ఈ పరిస్థితి సదీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉంటుందని రాశారు. అప్పుడు ఏర్పడే ప్రభుత్వం భారతదేశాన్ని ఆధునీకరిస్తుందని, ప్రజలకు జీవితాలను ప్రసాదిస్తుందని పేర్కొన్నారు.'వాస్తవంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యల్లో పేదరికం, నిరుద్యోగం, పోషకాహార లేమి (దేశంలో ప్రతి ఇద్దరు పిల్లల్లో ఒకరు పోషకాహార లేమితో బాధపడుతున్నారని గ్లోబల్ హంగర్ ఇండెక్స్ పేర్కొంటున్నది), ఆకాశాన్ని అంటుతున్న ఆహార, ఇంధన, ఔషధాల ధరలు, దాదాపు తగిన ఆరోగ్య వ్యవస్థ లేకపోవడం, పేదలకు మంచి విద్య అందకపోవడం' అని కట్జు తన వ్యాసంలో పేర్కొన్నారు. కుల, మత ఓటు బ్యాంకు ప్రాతిపదికన ఎక్కువగా ఆధారపడే ప్రస్తుత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ సమస్యలు పరిష్కారం కాబోవని ఆయన తెలిపారు.కులతత్వం, మతతత్వం అనేవి భూస్వామ్య శక్తులన్న కట్జు.. దేశ ప్రగతిని అవే నాశనం చేశాయని, కానీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వాటిని మరింత పాతుకుపోయేలా చేసిందని పేర్కొన్నారు. అందుకే దీని స్థానంలో ప్రత్యామ్నాయ వ్యవస్థ రావాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు ప్రస్తుత వ్యవస్థకు వెలుపలి వ్యవస్థలో ఉన్నాయని కట్జు అభిప్రాయపడ్డారు.ఆ వ్యవస్థ రావాలంటే కుల, మత భావనలకు అతీతంగా శక్తిమంతమైన ప్రజాపోరాటాలు, విప్లవాలు అవసరమని పేర్కొన్నారు. ఆ ప్రజాపోరాటాలకు ఆధునిక భావాలున్న, నిస్వార్థ, దేశభక్తియుత నాయకుల నాయకత్వం అవసరమని చెప్పారు. ఆ నాయకత్వంలోనే అమెరికా లేదా చైనా వంటి పారిశ్రామిక దిగ్గజంగా రూపాంతరం చెందేందుకు రాజకీయ, సామాజిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.అప్పుడే నిజమైన సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. శీఘ్రగతిన పారిశ్రామీకరణతోనే ప్రజల సంక్షేమానికి అవసరమైన సంపదను ఉత్పత్తి చేసుకోగలమని పేర్కొన్నారు. భారతదేశ అసలు సమస్య ఉత్పత్తిని ఎలా పెంచడం అనేది కాదని ఆయన అన్నారు. ఇప్పుడున్న అపార సాంకేతిక పరిజ్ఞానంతో, ఇతోధికంగా ఉన్న ప్రకృతి వనరులతో దానిని పెంచుకోవచ్చిని అయితే.. ప్రజల కొనుగోలు శక్తి పెంచడం ఎలాగన్నదే సమస్యని కట్జు పేర్కొన్నారు.అయితే.. చారిత్రక అనుభవాలు గమనిస్తే గతంలో అనేక విప్లవాలు సుదీర్ఘ సైద్ధాంతిక విప్లవాల అనంతరమే విజయవంతమయ్యాయని తెలిపారు. అందుకు ఈ విప్లవం తుపాకులు, బాంబుల్లా తన ఆలోచనలను ఉపయోగిస్తుందన్నారు. అసలైన విప్లవానికి బాటలు వేస్తుందని పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా ఆయన బ్రిటిష్, ఫ్రెంచ్, అమెరికా విప్లవాలను ఉదహరించారు. ఈ విప్లవాలన్నీ సిద్ధాంత పోరాటాల అనంతరం వచ్చినవేనని తెలిపారు.భారతదేశ ప్రస్తుతం సైద్ధాంతిక విప్లవ కాలం మీదుగా నడుస్తున్నదని, కానీ.. వాస్తవ విప్లవం చాలా దూరం ఉన్నదని మార్కండేయ కట్జు విశ్లేషించారు. ఈ కాలంలో దేశభక్తియుత జ్ఞానం కలిగినవారు భూస్వామ్య ఆలోచనా విధానంపై, కులతత్వం, మతతత్వం, మూఢనమ్మకాలు వంటి సంప్రదాయాలు, విధానాలపై తప్పనిసరిగా శక్తిమంతమైన, తిరుగులేని దాడి చేయాలన్నారు.వందల కోట్ల జనాభా ఉన్న భారతదేశ ఆలోచనా విధానాన్ని మార్చడం భారీ, అత్యంత క్లిష్టమైన పనే అయినప్పటికీ.. శతాబ్దాల భూస్వామ్య ఆలోచనా విధానంపై వాస్తవ విప్లవాన్ని

# పొంచి ఉన్న మరో ముప్పు.. ఇగ చేయొద్దు తప్పు

హైదరాబాద్,పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ శాశ్వత ప్రయోజనాలను కొల్లగొట్టేందుకు పోటీపడ్డాయే తప్ప తెలంగాణ ఆకాంక్షలకు పూచీ ఇవ్వలేకపోయాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి కీలకమైన సమయంలో తెలంగాణ సమాజం తెలివైన నిర్ణయం తీసుకోవాలని ఉద్బోధిస్తున్నారు. వ్యక్తిగత అంశాలను ముందుపెట్టి తెలంగాణ వ్యవస్థీకృత ఆత్మను ఆగం చేయొద్దని హితవు పలుకుతున్నారు. దాదాపు నెలరోజులుగా ఆ పార్టీల ప్రచారాంశాల్లో చోటుచేసుకున్న కీలకమైన అంశాలను లోతుగా విశ్లేషిస్తున్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా పలు కీలక అంశాలు తెరమీదికి వచ్చా యి. ఆయా అంశాల తేనెతుట్టెను కదిలిస్తే అసలు పరిష్కరించే అవకాశమేలేనివిగా ఉన్నాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.రెండు జాతీయ పార్టీలు వాటిపై తమ వైఖరిని ప్రదర్శించకపోగా అవి ఇచ్చిపుచ్చుకునే ధోరణినే అవలంభించాయని, తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఆ రెండు పార్టీల వైఖరి ఒక్కటేనని సామాజికవేత్తలు స్పష్టంచేస్తున్నారు. ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్, బీజేపీలకు చెక్‌పెట్టకపోతే తెలంగాణలో జరిగే పరిణామాలు ఏ విధంగా ఉండబోతున్నాయో వారు వివరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ హైదరాబాద్. అది కేవలం రాష్ట్ర రాజధాని మాత్రమే కాదు– ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక వైభవానికి ప్రతీక. తెలంగాణ ఆర్థిక జీవగడ్డ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొలిక్కి వస్తున్న దశలో హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేసేందుకు జరిగిన బలమైన కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొట్టింది. హైదరాబాద్ లేని తెలంగాణ.. తలలేని మొండెంతో సమానమని తెలంగాణ తిరుగుబాటు చేసిన విష యం తెలిసిందే. ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిన తరువాత రెండుసార్లు లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. అప్పుడెప్పుడూలేని వాదన ఈసారి ఎందుకు వచ్చింది? దీనిని తెరపైకి తెచ్చింది ఎవరు? దాని వెనుక ఉన్న మతలబు ఏమిటి? వంటి అంశాలను అర్థం చేసుకొని తెలివైన నిర్ణయం తీసుకోవాలి.రెండో రాజధాని: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఇష్టంలేని వాళ్లు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధాని చేయాలని సూచించారని గుర్తుచేస్తూ అనేక రకాల సూత్రీకరణలు చేశారు. ఆ మహనీయు డు రెండో రాజధాని అని ఎందుకు సిఫారసు చేశారు? నాడున్న భౌగోళిక, రాజకీయ పరిస్థితులను రెండో రాజధానికి సహేతుకమైన వివరణలు ఇచ్చి ఆ వాదన ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు సరైంది కాదని తిప్పికొట్టారు. అయినా, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్‌ను రెండో రాజధానిగా తెరపైకి ఎందుకు తెచ్చారు? దీని వెనుక ఉన్న శక్తులకు సహకరిస్తున్నది ఎవరో తెలుసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.మెడపై వేలాడుతున్న ఉమ్మడి రాజధాని కత్తి: 1953లో తమిళనాడు నుంచి వేరుపడ్డ ఆంధ్ర రాష్ట్రానికి కర్నూలులో రాజధాని, గుంటూరులో హైకోర్టు ఉండేవి. రాజధాని సౌకర్యం లేక నానా అవస్థలు పడిన ఆంధ్రరాష్ట్రం కన్ను హైదరాబాద్ మీద పడింది. 1948 నుంచి 1956 వరకు ఉన్న హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌గా మారడం, ఉమ్మడి రాష్ట్రానికి హైదరాబాద్ రాజధానిగా దాదాపు ఆరు దశాబ్దాలు కొనసాగిన విషయం తెలిసిందే. 2014లో తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించే సందర్భంలో హైదరాబాద్ పదేండ్లపాటు ఉమ్మడి రాజధానిగా ఉంటుందని సాక్షాత్తు విభజన చట్టంలోనే పొందుపరిచారు. అయితే, విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ, ఐఐఎం, బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు, ఎయిమ్స్, ఐఐఎం, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు సహా అనేక అంశాలపై కేంద్రం తెలంగాణకు చట్టబద్ధ పూచీ ఇచ్చినా వాటిని నెరవేర్చలేదు. 2024 జూన్ 2తో పదేండ్ల ఉమ్మడి రాజధాని గడువు ముగుస్తున్నది. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో పదేండ్ల కాలం పూర్తి అవుతున్నా.. అక్కడ రెండు ప్రభుత్వాలు ఏర్పడినా రాజధాని నిర్మించుకోని కారణంగా కేంద్రంలో బీజేపీ లేదా కాంగ్రెస్ సారథ్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైతే హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువును పెంచే ప్రమాదం పొంచి ఉన్నది. ఇటువంటి తరుణంలో తెలంగాణ తెలివైన నిర్ణయం తీసుకోవాలి.



ఇచ్చంపల్లి కుట్ర: గోదావరి జలాలను తమిళనాడుకు తరలించే కుట్రకు రెండు పార్టీలు తెరలేపాయి. గోదావరి నదిపై ఇచ్చంపల్లి దగ్గర ప్రాజెక్టు నిర్మించి తరలిస్తామని బీజేపీ బాహాటంగా ప్రచారం చేసింది. బీజేపీ వాదనకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ స్పందించలేదు. కేంద్రంలో పదేండ్లు అధికారాన్ని చెలాయించిన బీజేపీ గోదావరి, కృష్ణానదీ జలాల వాటా తేల్చడంలో పదేండ్లు అంటీముట్టనట్టు వ్యవహరించింది. కాంగ్రెస్ దానికి వంత పాడినట్టుగా వ్యవహరించిందే తప్ప ఏనాడూ వాటా తేల్చాలని కోరలేదు. పైగా ఇటీవలే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణానది జలాలను కేఆర్ఎంబీకి అప్పగించింది. చివరికి అసెంబ్లీ సాక్షిగా ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడానికి ఉద్దేశించిన తీర్మానం చేసింది. ఇటువంటి వాతావరణంలో తెలంగాణ తలరాత నీటిమీద రాత కావద్దు.స్వీయ రాజకీయ అస్తిత్వం: 'మట్టిపనికైనా ఇంటివాడే కావాలి' అన్నట్టుగా తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ ఢిల్లీ కేంద్రంగా రాజకీయాలు నడిపే పార్టీలకు ఉండదని చరిత్ర నిరూపించిన సత్యం. అరవై ఏండ్లగోసను తీర్చి పదేండ్లు పసిడిరాసులు కురిసిన పల్లెలు ఇవ్వాళ ఎందుకు బెంగటిల్లాయి? తెలంగాణకు ముల్లు గుచ్చుకుంటే పంటితో తీసే పనిమంతుడు కావాలి కానీ, పారిపోయేవాళ్లు కాదనే విషయాన్ని గ్రహించాలి.ఆగని పగ.. అదే విషం: తల్లిని చంపి బిడ్డను బతికించారని, తలుపులు మూసి అప్రజాస్వామికంగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని, అమరవీరుల త్యాగాలను, ప్రజల ఆకాంక్షలను అవమానించింది బీజేపీ. ఆయా సందర్భాల్లో అదే పార్లమెంట్‌లో ఉన్న కాంగ్రెస్ మౌన ప్రేక్షకపాత్ర పోషించింది. ఆరు దశాబ్దాల తెలంగాణ పోరాటాన్ని, నాలుగున్నర కోట్ల ప్రజల తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవహేళన చేసిన సన్నివేశాలు గుర్తుచేసుకొని తెలివైన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇదే.జిల్లాల పునర్విభజన: జిల్లాల పునర్విభజనతో గడప గడపకూ సర్కారు ఫలాలు అందుతున్నాయి. 'చిన్నకుటుంబం చింతల్లేని కుటుంబం' అన్నట్టుగా భౌగోళికంగా చిన్న జిల్లాలు ఉండటం వల్ల పర్యవేక్షణ పెరిగి ప్రజలకు తక్షణ ప్రయోజనం కలిగింది. తద్వారా ప్రజల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. రెవెన్యూ డివిజన్ల సంఖ్య పెంపు, నూతన మండలాల ఏర్పాటుతో సంక్షేమ పథకాల అమలు కాలంతోపాటు పోటీ పడింది నిజమా? అబద్ధమా? బేరీజు వేసి నిర్ణయం తీసుకోవాలి.

రైతుబంధు కుదింపు

దశాబ్దాలుగా దగాపడిన రైతును ఒకదరికి తెచ్చేందుకు సాహసోపేతంగా ప్రారంభమైనదే రైతుబంధు. తన కాళ్ల మీద తాను నిలబడేదాకా రైతుకు సర్కారే అండగా ఉండాలన్న ఆకాంక్షతో కేసీఆర్ ప్రవేశపెట్టిన సీలింగ్‌లేని రైతుబంధు పథకం ఇంతాకలం విజయవంతంగా అమలైంది. వ్యవసాయరంగంలో విప్లవాత్మక చర్యగా రైతుబంధును ప్రపంచం కీర్తించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మూలస్థంభంగా ఉండే రైతును ఆదుకునే మానవీయ కార్యక్రమంగా రైతుబంధును ఐక్యరాజ్యసమితి అభివర్ణించింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా వెలువడిన ప్రకటనలు రైతుబంధును ప్రశ్నార్థం చేస్తున్నాయి. 5 ఎకరాల రైతులకే రైతుబంధు అమలు చేస్తామనే తీరుకు తేరుకొని సమాధానం చెప్పాల్సిన తరుణం ఇదే.

# లిప్‌స్టిక్‌పై నార్త్ కొరియాలో నిషేధం

ప్యోంగ్యాంగ్,ఉత్తర కొరియాలో కఠిన చట్టాలు అమలులో ఉన్నాయి. ఫ్యాషన్ అంశంలో కూడా వాటిని పాటిస్తున్నారు. కాస్మటిక్స్ యూజర్స్‌కు పెనాల్టీ విధిస్తున్నారు. ఎరుపు రంగు లిప్‌స్టిక్ పై ఉత్తర కొరియాలో తాజాగా నిషేధం విధించారు. నిజానికి ఎరుపు రంగుకు కమ్యూజినంతో లింకు ఉన్నా.. ఆ రంగు లిప్‌స్టిక్‌ను నార్త్ కొరియా బ్యాన్ చేయడం గమనార్హం. ఎక్కువగా మేకప్ వేసుకున్నవాళ్లను నార్త్ కొరియన్లు పట్టించుకోరు. మేకప్ వేసుకోవడాన్ని పశ్చిమ దేశాల సంస్కృతిగా ఉత్తర కొరియన్లు భావిస్తున్నారు. ఎరుపు రంగు లిప్‌స్టిక్ వేసుకున్నవాళ్లు ఎక్కువ అట్రాక్టివ్‌గా కనిపిస్తారని కొరియన్లు భావిస్తున్నారు. ఇది ప్రభుత్వ వైఖరికి విరుద్ధమన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మహిళలు సాదాసీదాగా ఉండాలన్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకం అన్న విధానాన్ని పాటిస్తున్నారు. అందుకే అక్కడి చట్టాల ప్రకారం.. మహిళలు అతి తక్కువ స్థాయిలో మేకప్ ధరించాల్సి ఉంటుంది.రెడ్ లిప్‌స్టిక్ ఒక్కటే కాదు.. వ్యక్తిగతంగా అందంగా కనిపించాలన్న అంశాలపై ఉత్తర కొరియాలో అనేక ఆంక్షలు ఉన్నాయి. ఇటీవల కాలంలో కిమ్ జాంగ్ ఉన్ సర్కారు అనేక కాస్మటిక్ వస్తువులను బ్యాన్ చేసింది. మహిళలు స్కిన్నీ, బ్లూ జీన్స్ వేసుకోరాదు. బాడీ పియర్సింగ్, హెయిర్‌స్టయిల్స్, ముల్లెట్స్, పొడుగైన కురులు ఉండరాదు. కేవలం సర్కారు అనుమతి ఇచ్చిన హెయిర్‌స్టయిల్స్‌లో మాత్రమే మహిళలు, పురుషులు కనిపించాల్సి ఉంటుంది. కొన్ని సిద్ధాంతపరమైన ఆంక్షలు కూడా నార్త్ కొరియాలో ఉన్నాయి. బ్లాక్ ట్రెంచ్ కోట్లను ధరించరాదు. ఎందుకంటే కిమ్ వేసుకున్న స్టయిల్ డ్రెస్సులను మరొకరు వేసుకోరాదు. తనను ఎవరూ కాపీ కొట్టరాదన్న అభిప్రాయాన్ని కిమ్ వ్యక్తం చేశారు. ఫ్యాషన్ విషయంలో ఎవరు ఎలా ఉంటున్నారో పర్యవేక్షించేందుకు ప్రత్యేక పోలీసులు బృందాలు నిఘా పాటిస్తుంటాయి. ఒకవేళ ప్రజలు ఎవరైనా ఆ ఆంక్షలను ఉల్లంఘిస్తే, వాళ్లు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆడవాళ్లు బ్లూ జీన్స్ వేసుకుంటే వాళ్లకు శిక్ష తప్పదు. కొన్ని సందర్భాల్లో ÷న్ వేస్తారు. కొన్ని సందర్భాల్లో వాళ్ల దుస్తుల్ని చింపేస్తారు. దీని వల్ల వాళ్లు మరోసారి ఆ డ్రెస్సు వేసుకోరన్న అభిప్రాయం ఉన్నది.

# పన్నుల భారంతో ఆర్థికమాంద్యం




న్యూఢిల్లీ, యుద్ధాలు, అంతర్జాతీయ పరిణమాల కారణంగా చమురు, సహజవాయువుల ధరలు విపరీతంగగా పెంచుతూ పోవడం వల్ల దేశంలో తయారీరంగం కుదేలయ్యింది. అలాగే ధరల పెరుగుదలకు కారణమయ్యింది. ఈ ధరలపై పన్నుల వసూళ్లు కూడా పెంచడంతో మరింతగా ఆర్థిక రంగం కుదేవలుతూ వస్తోంది. దీనికి పరిస్కారం కనుగొనకుండా ఆదాయ మార్గం పెరిగిందన్న ధోరణిలో కేంద్రం ఉంది. ఈ చర్యల కారణంగా ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయి. కొనుగోలు శక్తి తగ్గుతోంది. వస్తూత్పత్తి పెరుగుతున్నా మార్కెట్ లేకుండా పోతోంది. దీంతో వస్తువుల ధరలు పెరిగి సామాన్యులకు అందుబాటులోకి రాకుండా పోతున్నాయి. అందువల్ల మన పన్నుల విధానాన్ని తక్షణం సమీక్షించాల్సిఉంది. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి తగ్గట్లుగా విధానాలు ఉండాలి. నిజానికి యుద్ధాల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. తరవాత ఇజ్రాయిల్ యుద్ధం కూడా ఇదే పరిస్థితిలోకి నెట్టింది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పరిణామాల కారణంగా ధరల దాడి తప్పడం లేదు. ప్రధానంగా ఆయిల్, నూనెల ధరలు ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పెట్రో,గ్యాస్ ధరలు ముమ్ముందు మరింతగా పెరిగే అవకాశాలు లేవని చెప్పలేం. మంచినూనెల సరఫరా కూడా దెబ్బ తినే అవకాశం ఉన్నందున ఇప్పటికే పామ్ ఆయిల్, సన్‌ప్లవర్ ఆయిల్, సోయా నూనె, వనస్పతి ధరలు కూడా పెరగడం మొదలెట్టాయి. మనదేశ చమురు ఉత్పత్తుల వినియోగంలో 85 శాతం దిగుమతులపై ఆధారపడి జరుగుతుంది. కరోనా వలన, ఇతర కారణాల వలన చమురు ఉత్పత్తుల వినియోగం తగ్గింది. కాని పెరిగిన ధరల వలన వాటికి వెచ్చించే మొత్తం మాత్రం పెరిగింది. ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించలేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మీద పెరగలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించి వేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు.పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగు తోంది. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరు తోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో కేంద్రంలోని ప్రభుత్వం వినియోగిస్తోంది. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతో భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూవుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. టోకు ధరల సూచి జనవరి 2021తో పోల్చితే జనవరి 2022 నాటికి 13 శాతాన్ని దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టు 9.2 శాతం కాకుండా 8.9 శాతమే ఉండబోతుందని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఒమిక్రాన్, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజాఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారులమీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. కేంద్ర రాష్ట్రాలు విధిస్తున్న సెస్సులను తగ్గిస్తే అనేక సమస్యలకు సమాధానం లభిస్తుంది. కేంద్రం తీసుకుంటున్న నిరణయాలు ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలే తప్ప దెబ్బతీయరాదు. జివిఎస్టీని సమీక్షించకుండా, పెట్రోల్ ధరలపై వ్యాట్ సమీక్షించకుండా ఎంతకాలం సాగించినా దేశం ఆర్థికశక్తిగా ఎదగదని గుర్తించాలి.

# ఎందుకీ దౌర్భాగ్యం

న్యూఢిల్లీ, సంకల్పం ఎంత గొప్పదయినా కావచ్చు... కానీ ఆచరణలో దానిని చేసి చూపితేనే లక్ష్యం నెరవేరుతుంది. తొలిసారి పార్లమెంట్ గడప దొక్కినప్పుడు ప్రోగ్రెస్ రిపోర్ట్ అందిస్తానని ఆనాడు మోడీ ప్రకటించారు. పనుల ద్వారా తానేంటో చూపుతానని అన్నారు. సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు కనిపించారు. కానీ ఈ నాలుగేళ్ల కాలంలో ప్రజలు గతంలో కన్నా హీనంగా బతుకీడు స్తున్నారు. వారి ఆశలు అడియాశలు అయ్యాయి. బతుకు భారంగా మారింది. అయినా వరుస విజయాలే లక్ష్యంగా పాలన సాగుతోంది తప్ప ప్రజలు మెచ్చే పాలన సాగడం లేదన్నది యాదార్థం. ఇది గమనించకుండా ప్రధాని మోడీ తన పాలనా తీరును కొనసాగిస్తున్నారు. తాను 140 కోట్ల మంది భారీతీయుల గొంతుక అంటున్న ప్రధాని ఇప్పటి వరకు నోట్ల రద్దు, జిఎస్టీ వంటి విషయాలపై స్పష్టత ఇవ్వడం లేదు. ప్రజల గొంతుక కాస్తా పారిశ్రామికవేత్తల గొంతుకగా మారింది. ఎదురువుతున్న సవాళ్లను పర్యవసానాలను ప్రధాని మోడీ ఎక్కడా తన ప్రచారంలో ప్రస్తావించడం లేదు. వాటి విపరీత ప్రభావాలను చర్చించడం లేదు. వాటి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలయినా పట్టించుకోవడం లేదు. ధరలు ఆకాశాన్నంటినా గమనించడం లేదు. ధాన్యం ఉత్పత్తులు పెరిగినా రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. బ్యాంకులకు వెళ్లడం మహాపాపం అన్న విధంగా వ్యవస్థ తయారయినా దానిని పట్టించుకోవడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలు కడుపునిండా తిని, నిద్రపోతున్నారన్న భావన లేకుండా పోయింది. సామాన్యులు సంపన్నులుగా మారకున్నా కూలీనాలీ చేసుకుని బతకగలగాలి. అలాంటి స్థితి ఉండాలి. పేదమధ్య తరగతి ప్రజలు భరోసాగా మనగలగాలి. కానీ అలాంటి పరిస్థితులు ఈ పదేళ్లలో మాయమయ్యాయి. భారత ఆర్థికవ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచమంతా ఈ విషయాన్ని గుర్తించిందని ప్రచారం చేసుకోవడంతో సామాన్యులు కడుపు నిండదు. పేదరికం పోతే ఇంకా ఉచిత బియ్యం పంపిణీ ఎందుకు చేస్తున్నారో చెప్పరు. గోదాముల్లో మగ్గుతున్న ధాన్యం బయటకు రావడం లేదు. ఇవన్నీ వినడానికి లేదా విదేశాల్లో ఉన్నవారికి చెబితే బాగానే ఉంటాయి. కానీ అదే సందర్భంలో దేశప్రజల మనోగతం ఏమిటో ప్రధాని గుర్తించడం లేదు. చాయ్‌వాలా నుంచి ఎదిగిన మోడీ క్షేత్రస్థాయిలో సమస్యలు ఎలా ఉంటాయో తెలియని వ్యక్తి కాదు. క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఏంటో కొత్తగా తెలుసుకోవాల్సిన అవసరం లేదు. ఎంతసేపు విదేశీ పెట్టుబడులు, జిడిపి కాదు.. ప్రజల గొంతుక అంటే ప్రజలు ఏం చెబుతారో వినాలి. వినడం నేర్చుకుంటే పరిష్కారం చూపే ప్రయత్నం చేయవచ్చు. విపక్షాల విమర్శలను కూడా ప్రజల గొంతుకగా భావించాలి. అయితే విపక్షం విమర్శల కన్నా ఆరోపణలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో కేవలం అక్కడ విజయమే లక్ష్యంగా పావులు కదిపారు. ప్రజల సంకల్పాన్ని నెరవేర్చేందుకు తాను నిజాయతీతో కృషి చేస్తున్నానని ప్రధాని మోదీ చెప్పారు. అభివృద్ధే తన మంత్రమని, అందులో రాజీ లేదని పదేపదే పలు ప్రచార సభల్లో స్పష్టం చేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితుల గురించి ఆరా తీయడం లేదు. ఎన్నికల ముందు కూడా ఇంకా అబద్దాలే ప్రచారంలో ముందున్నాయి. మన దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు బాగా పెరిగాయని, ఈ ప్రభుత్వానికి భిన్నమైన ఆలోచన ఉందని, దేశీయంగా భారత్ బాగా పనిచేస్తోందని అంతర్జాతీయ సమాజం గుర్తించిందని, ప్రపంచ దృష్టిని ఆకర్షించడం మంచి పరిణామని అంటున్నారు. సామాజిక, ఆర్థిక, సుపరి పాలనకు సంబంధించి ప్రభుత్వం సాహసోపేతమయిన విధాన చర్యలను తీసుకుంటోందని వెల్లడించారు. దేశంలో సులభతర వాణిజ్యం మెరుగయిందని, ప్రపంచానికి అదేంటో తెలుసని అన్నారు. ప్రపంచం నేరుగా భారత్‌తో మాట్లాడాలను కోవడం సహజమని, మన విధానాలు, సామర్థ్యం గురించి నేరుగా వినాలను కుంటోందని, నాయకుడి నుంచి వినడం ముఖ్యమని చెప్పారు. ఆర్థిక విజయాలంటే ప్రజల జీవన ప్రమాణాలు పెరగడం. విద్య,వైద్య రంగాలు అభివృద్ధి చెందాలి. పర్యావరణం మెరుగు పడాలి. ఈ దిశగా అడుగులు వేయాలి. విదేశాలకు వెళ్లి మన గొప్పలు చెప్పుకున్నంత మాత్రాన ప్రజల జీవితాల్లో మార్పు రాదని గుర్తుంచుకోవాలి. మన ప్రజలు వెళ్లి విదేశాల్లో గొప్పగా చెప్పుకోగలగాలి. గొప్పగా బతుకుతున్నారని చెప్పుకోవాలి. అప్పుడే భారత్ గొప్పతనం ప్రపంచం తెలుసుకుంటుంది. రాజకీయ అవినీతికి అడ్డుకట్టవేసి ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను చేస్తే ప్రజలు గర్విస్తారు. ఈ ఎన్నికల తరవాత అయినా పాలకులు ఎవరైనా ఈ తరహా ఆలోచన చేయాలి. పెరిగిన ధరలు కంట్రోల్ చేయాలి. ఉపాధిరంగాలను ప్రోత్సహించాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది.


# కాశ్మీర్‌లో పోటీకి నై..అభ్యర్థులను ప్రకటించని బీజేపీ




జమ్మూ: ఆర్టికల్ 370 రద్దు తర్వాత కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకాశ్మీర్‌లో తొలిసారిగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. జమ్మూకాశ్మీర్‌లో మొత్తం ఐదు ఎంపీ స్థానాలుండగా.. అందులో మూడు స్థానాలు బారాముల్లా, శ్రీనగర్, అనంత్‌నాగ్-రాజౌరీలు కాశ్మీర్ లోయలో ఉన్నాయి. అయితే, మే 13న శ్రీనగర్‌లో పోలింగ్‌తో కాశ్మీర్‌లో ఎన్నికల ప్రక్రియ. లోయలోని మిగిలిన రెండు స్థానాలకు 20, 25న ఎన్నికలు జరుగుతున్నాయి.ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకాశ్మీర్‌లో పరిస్థితి మారిపోయిందనీ, పర్యాటక రంగం వృద్ధిని సాధించిందనీ, వాణిజ్య-వ్యాపారాలు సాఫీగా సాగుతున్నాయనీ, జీ20 వంటి అంతర్జాతీయ సదస్సును ఇక్కడ నిర్వహించవచ్చని అధికార బీజేపీ ప్రభుత్వం ఇప్పటిదాకా చెప్పుకుంటూ వచ్చింది. ఇంత సానుకూల మార్పు వచ్చిందని చెప్పుకుంటున్న కాషాయపార్టీ లోయలోని మూడు స్థానాలకు పోటీ నుంచి దూరంగా ఉండటం. ఈ మూడు స్థానాలకు అభ్యర్థులు పోటీలో దించకపోవటానికి గల కారణాలు ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.2019లో మోడీ ప్రభుత్వం జమ్మూకాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసిన విషయం విధితమే. అలాగే, జమ్మూకాశ్మీర్‌ను జమ్మూ మరియు కాశ్మీర్, లధఖ్‌లు అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించబడింది. కొంతమంది విశ్లేషకులు కాశ్మీర్‌లో 2024 ఎన్నికలను ఆ 2019 ఎత్తుగడలపై రెఫరెండంగా గుర్తించారు. తరుణంలో తమ అభ్యర్థులను బీజేపీ నిలబెట్టకపోవటంపై రాజకీయ వర్గాల్లో ఇలాంటి చర్చలు జరుగుతున్నాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అంతా సానుకూలంగా మార్పు వచ్చిందన్న బీజేపీ.. పోటీ నుంచి ఎందుకు తప్పించుకున్నదో స్పష్టం చేయాలని విమర్శకులు, విపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు.ఆర్టికల్ 370 రద్దుపై లోయలోని ప్రజలు ఆగ్రహంతోనే ఉన్నారని, ఇక్కడున్న మూడు ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తే ఓడిపోవటమేగాక.. డిపాజిట్ రాదనే భయంతోనే బీజేపీ ఇక్కడ తన అభ్యర్థులను నిలబెట్టిందని అంటున్నారు. ఒకవేళ తమ అభ్యర్థులు ఓడిపోతే..ఆర్టికల్ 370 రద్దుపై ప్రజల వ్యతిరేకతగా బీజేపీ ఓటమిని భావించే అవకాశం ఉంటుందన్న భయంతోనే కాషాయపార్టీ వెనకడుగు వేసిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఆర్టికల్ 370 రద్దుపై కాశ్మీర్‌లోయలోని ప్రజలు బీజేపీపై ఇప్పటికీ ఆగ్రహంతో ఉన్నారు. ఇక్కడి కాశ్మీరీలు ప్రతిరోజూ ఈ ప్రాంత ప్రత్యేక హోదాను రద్దు చేయటం, ఆ తర్వాత వేలాది మందిని అరెస్టు చేసిన తర్వాత భద్రతాపరమైన అణిచివేతకు అన్న బీజేపీ నిర్ణయంపై ఇప్పటికీ కోపాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం మోడీని ప్రభుత్వం.. స్వేచ్ఛను హరించిందనీ, జర్నలిస్టులను అరెస్టు చేసిందనీ, ఫెడరల్ ప్రభుత్వాన్ని విమర్శించే వార్తా సైట్‌లను గుర్తించిందనీ, అధిక నిరుద్యోగం, విద్యుత్ కొరత, ప్రాథమిక మౌలిక సదుపాయాల కొరత ఈ ప్రాంతాన్ని పీడిస్తున్నాయని ఇక్కడి ప్రజలు అంటున్నారు. తమ అసంతృప్తి ఈ సారి కాశ్మీర్ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబిస్తుందని కొందరు అంటున్నారు. మరికొందరు తమకు ఓటు వేయటానికి ఇబ్బంది పడబోమని వారికి.శ్రీనగర్ నుంచి నేషనలిస్ట్ కాన్ఫరెన్స్(ఎన్.సీ) అభ్యర్థిగా ఉన్న సయ్యద్ అగా రుహుల్లా మాట్లాడుతూ.. కాశ్మీరీ ఓటర్లు తమ అసమ్మతిని వ్యక్తీకరించడానికి ఈ ఎన్నికలకు అవకాశం కల్పించాలని అన్నారు. 2019 నుంచి రాష్ట్ర శాసనసభ సస్పెండ్ చేయబడినందున ప్రజల హక్కులు కోల్పోయారని, కాశ్మీరీలకు స్థానిక ప్రభుత్వం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాశ్మీరీలు తమ భూమి, సంస్కృతిపై దాడి జరుగుతుందని భయపడుతున్నారు. ఆర్టికల్ 370 కాశ్మీర్‌లో భూమిని కొనుగోలు చేయకుండా, స్థిరపడకుండా బయటి వ్యక్తులను నిరోధించారు. అయితే ప్రస్తుతం ఆ రక్షణ పోయిందనీ, బీజేపీ ఈ ప్రాంతంలో జనాభా మార్పు కోసం ప్రయత్నిస్తున్నదని స్థానికులు చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "కాశ్మీర్‌లో పోటీ చేస్తే, ఎన్నికలు ఆర్టికల్ 370పై ప్రజాభిప్రాయ సేకరణగా మారుతాయనీ, అది పార్టీని ఇబ్బందికర స్థితిలోకి నెట్టివేస్తుందని బీజేపీకి తెలుసు" అని కాశ్మీర్‌లోని రాజకీయ విశ్లేషకుడు ముహమ్మద్ అన్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా గతనెలలో జమ్మూలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ.. బీజేపీ ప్రజల హృదయాలను గెలుచుకోవాలని కోరుకుంటున్నదనీ, లోయలోనూ 'కమలం వికసించటానికి' తొందరేమీ లేదని అన్నారు. బీజేపీ 1996లో పోటీ చేయటం ప్రారంభించినప్పటి నుంచి శ్రీనగర్, బారాముల్లా, అనంతనాగ్-రాజౌరీ మూడు కాశ్మీర్ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేదు. శ్రీనగర్‌లో మే 13న, బారాముల్లా మే 20న, అనంత్‌నాగ్-రాజౌరీ మే 25న ఎన్నికలకు వెళ్లనున్నది. మొన్నటి వరకు కాశ్మీర్‌లో బీజేపీ పోటీ చేస్తుందని అంతా భావించారు. రెండు నెలల క్రితం జాతీయ ఎన్నికల ప్రకటనకు రోజుల ముందు, 2019 ఆర్టికల్ 370 రద్దు తర్వాత మొదటిసారిగా మోడీ ఈ ప్రాంతంలో అతిపెద్ద నగరమైన శ్రీనగర్‌ను సందర్శించారు. మీ హృదయాలను పొందేందుకు నేను తీవ్రంగా కృషి చేస్తున్నాననీ, ఆ ప్రయత్నం కొనసాగుతుందని చెప్పారు. అయినప్పటికీ, కాశ్మీర్‌లో పోటీ చేసే సాహసాన్ని మోడీ కూడా చేయలేకపోతున్నారని రాజకీయ నాయకులు అంటున్నారు.ఈ ప్రాంతం భారత్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి ఎక్కువ కాలం పాలక పక్షంగా ఎన్సీ, పీడీపీలు కాశ్మీర్ లోయలో ప్రధాన పోటీదారులుగా ఉన్నారు. కాంగ్రెస్, బీజేపీలు జమ్మూలో ప్రభావం చూపాయి. ఎన్సీ, పీడీపీలు బీజేపీఎన్సీ నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (అలయన్స్) సవాలు చేస్తున్న కాంగ్రెస్ వ్యతిరేకతని ప్రతిపక్ష ఇండియా కూటమిలో భాగం. అయినప్పటికీ, ఈ రెండు ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు కాశ్మీర్‌లో పరస్పరం పోటీ పడుతుండటం. కాశ్మీర్‌లో ఉన్న మరో రెండు పార్టీలైన అప్నీ పార్టీ, పీపుల్స్ కాన్ఫరెన్స్‌లు బీజేపీకి పరోక్షంగా మిత్రపక్షంగా ఉన్నాయని వాదనలు ఉన్నాయి. అయితే, ఆ రెండు పార్టీలు మాత్రం ఈ వాదనలను ఖండించాయి.

# బీజేపీకి మెజారిటీ రాకపోవచ్చు: యోగేంద్ర యాదవ్

న్యూఢిల్లీ,ఈ లోక్‌సభ ఎన్నికలు మలుపు తిరిగిన మాట వాస్తవమని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు యోగేంద్ర యాదవ్ అన్నారు. తాను కర్ణాటక, తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, పంజాబ్,హర్యానా వెళ్లానని చెప్పారు. ఎన్నికలపై పదేహేళ్ల నా అనుభవంతో చెబుతున్నాను. బీజేపీకి మెజారిటీ రాదని చెప్పారు. ఆ పార్టీకి మెజారిటీకి అవసరమైన సీట్లు కూడా రావని, ఎన్డీఏ కూటమికి కూడా 270 సీట్ల కంటే తక్కువే వస్తాయని అంచనా వేశారు.2019లో బీజేపీకి సొంతంగా 303 సీట్లు వస్తే ఎన్డీఏ కూటమి భాగస్వామ్యపార్టీలకు 353 సీట్లు వచ్చాయి. ఇప్పుడు రాష్ట్రాల వారీగా చూస్తే కర్ణాటకలో 10 సీట్లు, మహారాష్ట్రలో 20, రాజస్థాన్ం గుజరాత్‌లలో 10, హర్యానా, పంజాబ్, చండీగఢ్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీలలో కనీసం 10, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్‌లలో 10, ఉత్తర్‌ప్రదేశ్ం ఉత్తరాఖండ్‌లలో 15, బీహార్‌లో 15, బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో 10 ఇలా బీజేపీ, ఎన్డీఏ కూటమిలోని పార్టీలు 100 సీట్ల వరకు కోల్పోతున్నాయి. మరోవైపు తమిళనాడు, కేరళ, తెలంగాణ మూడు రాష్ట్రాల్లో



కలిపి 5 సీట్లు, ఏపీలో 10 ఎన్డీఏకు సీట్లు వస్తాయని. ఇది ఎగ్జిట్‌పోల్స్ కావని ఇప్పుడు పరిస్థితి ప్రకారం బీజేపీకి సొంతంగా 233 వరకు, ఎన్డీఏ కూటమితో కలిపి 268 సీట్లు రావొచ్చు అని ఆయన అంచనా వేశారు.

# కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొత్తగా సాగాలి



న్యూఢిల్లీ,మరో మూడు విడల్లో ఎన్నికలు ముగిసి, జూన్ 4న ఫలితాలు వెలువడ్డ తరవాత కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడనుంది. కొత్తగా ఏర్పాడే ప్రభుత్వం కొత్త ఆశలతో ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రధానంగా ఇప్పటి వరకు జరిగిన అనేక అవకతవకలపై వచ్చిన విమర్శలను ముందుకు పెట్టుకుని పాలనను మరింత పారదర్శకంగా ముందుకు సాగించాలి. ఇంతకాలం ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై బిజెపి ప్రభుత్వం కేంద్ర విచారణ సంస్థలను, గవర్నర్లను ప్రయోగించి, బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్న తీరును పరోక్షంగా సుప్రీం గతంలోనే హెచ్చరించింది. గవర్నర్ల తీరును సుప్రీం పలు సందర్భాల్లో ఆక్షేపించింది. ఈ క్రమంలో కేంద్రంలో ఎన్‌డిఎ కూటమి, ఇండియా కూటమిల్లో ఎవరు ప్రభుత్వం ఏర్పాటు చేసినా గతంలో చేసిన పాపాలను కడిగి వేసుకోవాలి. కొత్తగా పాలనకు శ్రీకారం చుడితేనే దేశం ముందుకు వెళ్లగలదు. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. ఇది దేశంలో అర్థిక భారాన్ని కలిగిస్తుందే తప్ప మరోటి కాదు. ఈ భారాన్ని తొలగించుకుంటే ఖజానాపై భారం తప్పుతుంది. అలాగే రాష్ట్రాల్లో ప్రశాంత వాతావరణం ఉంటుంది. ఇదే సమయంలో రాష్ట్రాల హక్కులకు ఇబ్బంది కలిగించే ప్రయత్నాలను ఎదుర్కోవడానికి, అధిగమించడానికి, పోరాడటానికి, ప్రతిఘటించడానికి రాష్ట్రాలు సమిష్టితో ముందుకు వెళ్లాల్సి ఉంది. అన్ని ౼ాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకం కావాల్సి ఉంది. దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సముదాయాన్ని ఏర్పాటు చేయాలి. రాష్ట్రాలకు మరిన్ని హక్కులు కల్పించేందుకు రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం లేకున్నా ఉన్న హక్కులను కాలరాయకుండా చూడాలి. ఇందుకు ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా నిబద్ధతగా పాలన చేయాలి. రాజ్యాంగబద్దంగా నడుచుకోవాలి. ఇది జరగాలంటే రాజకీయాల హద్దులు దాటి ఐక్యంగా కలిసి రావాల్సి ఉంటుంది. ప్రస్తుత రాజకీయ వాతావరణం దృష్ట్యా, భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావడం, ఐక్య ఫ్రంట్ ఏర్పాటు చేయడం చాలా ముఖ్యం. భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలు కలిస్తేనే విజయం సాధ్యమవుతుంది. ఈ విజయమే ఈ దేశానికి, సామాజిక న్యాయం, సమానత్వం, లౌకికవాద ఆదర్శాలకు భరోసానిస్తుంది. అటువంటి విజయాన్ని సాధించేందుకు ప్రతిపక్షం చర్యలు చొరవ చూపుతుందా అన్నది చూడాలి. కమ్యూనిస్ట్ పార్టీ అన్ని సమయాలలో కేంద్ర, రాష్ట్ర సంబంధాల సమస్యను తీవ్రంగా తీసుకుని పోరాడుతోంది. గతంలో కాంగ్రెస్ అవలంబించిన్న విధానాలను బిజెపి దూకుడుగా కొనసాగించిందే తప్ప మార్పులకు శ్రీకారం చుట్టలేదు. ప్రధానంగా రాష్ట్రాల ప్రభుత్వాలను కొత్త తరహాలో కూల్చివేస్తోంది. కేంద్రం-రాష్ట్ర సంబంధాలను ప్రజాస్వామ్యకరించడం వారి ఎజెండాలో లేదని తేలిపోయింది. రాష్ట్రాలకు హక్కుగా ఉన్న వాటి కోసం పోరాడేందుకు కాంగ్రెస్ సిద్ధం కావాలి. గతంలో ఏ ఒక్క అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తడానికి ముందుకు వచ్చినా చర్చలకు అవకాశం లేకుండా చేశారు. కేంద్రం-రాష్ట్ర సంబంధాలను ప్రజాస్వామ్యీకరించడం చాలా అవసరం. తద్వారా రాష్ట్రాల హక్కులు రక్షించబడతాయి. దేశం ఐక్యత, సమగ్రతను కాపాడేలా చూసుకోవాలి. దీన్ని పరిగణనలోకి తీసుకునే చర్యలు ఇప్పుడు దేశానికి అవసరం. భిన్నత్వంలో ఏకత్వమే మనబలం. సమాఖ్య వ్యవస్థను ధ్వంసం చేయరాదు. 1959లో సభలో మెజారిటీ ఉన్నప్పటికీ కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో ,కేంద్ర-రాష్ట్ర సంబంధాల అప్రజాస్వామిక స్వభావం తెరపైకి వచ్చింది. ఇకపోతే రాష్ట్రాలు విచ్చలవిడిగా అప్పులు చేయడాన్ని అడ్డుకోవాలి. అప్పులు చేసి పందేరాలు చేసే పథకాలను ఆపగలగాలి. ఇష్టం వచ్చినట్లుగా నగదు బదిలీలపై ఆంక్షలు విధించాలి. రాష్ట్రాల రుణ భారాన్ని తగ్గించడం, వారి రుణాలపై వడ్డీని తగ్గించడం, కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను పెంచడం వంటి వాటిపై సమగ్ర చర్చ చేయాల్సి ఉంది.

# కాంగ్రెస్‌కు టెంపోలో డబ్బులు పంపారా!

న్యూఢిల్లీ: అదానీ, అంబానీల నుంచి కాంగ్రెస్‌కు టెంపోల నిండా డబ్బులు అందిస్తాయన్న ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తిప్పికొట్టారు. ధైర్యవంతమైన బీజేపీ ప్రభుత్వం అదానీ, అంబానీలను ఎందుకు అరెస్టు చేయలేదు? అని ప్రశ్నించారు. అలాగే 'మీరు హేమంత్ సోరెన్‌ను అరెస్ట్ చేశారు. అదానీ, అంబానీలను ఎందుకు అరెస్టు చేయడం లేదు' అని మల్లికార్జున్ ఖర్గే అన్నట్లు పీటీఐ వార్తా సంస్థ కూడా చేసింది.కాగా, ప్రధాని మోడీ ప్రభుత్వం పాలసీలు రూపొందించినప్పు డు అదానీ సహా కొంత మంది పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరించారని రాహుల్ గాంధీ విమర్శించారు. రైతుల సంక్షేమాన్ని ఫణంగా పెట్టి పారిశ్రామికవేత్తల రుణాలను కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని గతంలోనే. ఇటీవల తెలంగాణాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ గాంధీపై మోడీ విరుచుకుపడ్డారు. 'కాంగ్రెస్ యువరా జు ఐదేండ్లుగా పదే పదే ఒక విషయం చెబుతున్నారు. రాఫెల్ ఇష్యూ తెరుమరుగ య్యాక ఐదుగురు పారిశ్రామికవేత్తలను, ముఖ్యంగా అంబానీ, అదానీలను లక్ష్యంగా చేసుకున్నారు. అయితే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగానే వారిపై దాడులు చేయడం మానేశారు. కాంగ్రెస్‌కు టెంపో లోడ్లు (కరెన్సీ)



చేరాయా? అని నేను అడగాలనుకుంటున్నా.రాత్రికి రాత్రే అంబానీ, అదానీపై యువరాజు ఆరోపణలు ఆగిపోవడానికి ఏ డీల్ జరిగింది'అని మోడీ ప్రశ్నించారు.

# మహాలక్ష్మి పథకం కింద రూ.లక్ష



న్యూఢిల్లీ: తమ మ్యానిఫెస్టోలో గ్యారంటీలతో దేశంలోని మహిళల స్థితిగతులు పూర్తిగా మారిపోతాయని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ తెలిపారు. తీవ్ర సంక్షోభం వల్ల మహిళలు గడ్డుకాలం ఎదుర్కొంటున్నారని సోమవారం విడుదల చేసిన వీడియో సందేశంలో అన్నారు. అలాంటి వారందరికీ కాంగ్రెస్ హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల లబ్ధి చేకూరుతుందని చెప్పారు."స్వాతంత్ర్య సంగ్రామం మొదలుకొని నేటి ఆధునిక భారత నిర్మాణం వరకు మహిళల కృషి మరువలేనిది. కానీ, ద్రవ్యోల్బణం వల్ల నేడు వారు తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్నారు. వారి కష్టానికి న్యాయం చేకూర్చేందుకు కాంగ్రెస్ విప్లవ గ్యారంటీతో ముందుకొచ్చింది. మహాలక్ష్మి పథకంతో ప్రతి పేద మహిళకు సంవత్సరానికి రూ.1 లక్ష లభిస్తాయి" అని సోనియా గాంధీ హామీ ఇచ్చారు.తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో ఇప్పటికే తాము అమలు చేస్తున్న గ్యారంటీల వల్ల అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని సోనియా పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు, ఆహార భద్రత వంటి విప్లవాత్మక చర్యల ద్వారా కోట్లాది మంది ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సాధికారత కల్పించింది. మహాలక్ష్మి ద్వారా దాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు.

ఆ ప్రధానుల ప్రత్యేకత మోడీకి అందేనా!

సోనియా గాంధీ వీడియో సందేశాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా తదితర పార్టీల నేతలు తమ 'ఎక్స్' ఖాతాల్లో పోస్ట్ చేశారు. ఒక్క ఓటు విలువ సంవత్సరానికి రూ.లక్షతో సమానమని సోనియా సందేశాన్ని షేర్ చేస్తూ రాహుల్ గాంధీ అన్నారు. "నిరుద్యోగం, ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న మహిళలకు కాంగ్రెస్ మహాలక్ష్మి పథకం సంజీవనిలా పనిచేయనుంది. ప్రతినెల ఖాతాల్లో రూ.8,500 జమ అయితే ఆర్థికంగా ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. మీ కుటుంబ భవిష్యత్తును మీరే నిర్ణయించగలరు" అని రాహుల్ రాసుకొచ్చారు.

## తిరుపతిలో పలుచోట్ల వైకాపా గుండాల దాడి

తిరుపతి,పోలింగ్ కేంద్రాల వద్ద వైకాపా నేతల దౌర్జన్యాలు కొనసాగాయి. తిరుపతి 13వ వార్డు 141, 142, 143 బూత్‌లలో దొంగ ఓట్లు వేసే ప్రయత్నాలు జరిగాయి. స్థానిక వైకాపా కార్పొరేటర్ తన మనుషుల్ని పిలిపించి దొంగ ఓట్లు వేయించే ప్రయత్నం చేశారు. వారిని అడ్డుకున్న జనసేన, తెదేపా నాయకులపై దాదాపు 100 మంది రౌడీలు దాడి చేశారు. కత్తులు చూపిస్తూ బెదిరించారు. అక్కడే ఉన్న పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించడంపై కూటమి నేతలు కిరణ్ రాయల్, రాజారెడ్డి తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించాలని, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారుల్ని కోరారు.

# మోడీ వ్యతిరేక సునామీ...

హైదరాబాద్ : మోడీకి వ్యతిరేకం గా ఈ దేశంలో సునామీ రాబోతోందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులు గుజరాత్‌కు త రలించుకుపోవాలని, యూపీ పరిస్థితి తెలంగాణలో తీసుకురావాలని చూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుకూలంగా. సోమవారం కొడంగల్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో అధికారంలోకి వచ్చేది యా కూటమి ప్రభుత్వమేనని, ఎండియే పత్తాలేకుం డా పోతుందన్నారు. సౌత్ ఇండియాలో బిజెపికి 15 నుంచి -20 సీట్లు కూడా రావని ఆయన జోస్యం చె ప్పారు. ఈ ఎన్నికలు మాకు రెఫరెండం అని, ఇండి యా కూటమి విజయం సాధించబోతోందని సిఎం రేవంత్ ధీమా వ్యక్తం చేశారు.రైతు బంధు ఎలా ఇచ్చామో పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని, రుణమాఫీ అసాధ్యమైన టాస్క్ కాదని ఆయన తెలిపారు. కెసిఆర్ కేఏ పాల్ మాదిరిగా మా ట్లాడ మానసిక ఒత్తిడితో, నిరాశతో భా వోద్వేగంతో ఆయన ప్రకటనలు అందుకున్న సిఎం రేవంత్. కెసిఆర్ పై తనకు సానుభూతి తెలిపాడు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39. 5 శాతం ఓట్లు వచ్చినట్లు, ఈ ఎన్నికల్లో అంతకు మించి వస్తాయన్నారు. 2025తో మోడీకి 75 ఏళ్లు నిండ వయస్సును అమలు చేస్తే బిజెపిలో ప్రధాని ఎవరో తేల్చుకోవాలన్నారు. బిజెపి మొత్తం 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తుందని అలాంటప్పుడు 400 సీట్లు బిజెపికి ఎలా వస్తాయని ముఖ్య మంత్రి రేవంత్ ప్రశ్నించారు.

ఎవరు నామ్ దార్? ఎవరు కామ్ దార్ ?

నరేంద్ర మోడీ దేశ ప్రజలను మాయ మాటలు చెబితే మోసం రాహుల్ గాంధీ డిబెట్ కు పిలిస్తే తాము నామ్ దార్ కాదు కామ్ దార్ అని మోడీ చేసిన వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చా రు. ఇండియా పేరుతో మేం ప్రజలను ఓట్లు అడుగుతుంటే మోడీ పేరుతో బిజెపి ఓట్లు అడుగుతోందని సిఎం రేవంత్ కూటమి. ఇందులో ఎవరు నామ్ దార్? ఎవరు కామ్ దార్ అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీని పప్పు అని హేళన చేశారు. కానీ, అదే పప్పుతో చర్చకు రమ్మంటే పారిపోతున్నారని సిఎం రేవంత్. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమన్నారు. దేశంలో మోడీ వ్యతిరేక వేవ్ నడుస్తోందని రాబోయేది సునమీయే అని అన్నారు. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బిజెపి, ఎన్డీఏకు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరన్నారు.

మోడీ రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదు

13 ఏళ్లు సిఎంగా, 10ఏళ్లు పిఎంగా పనిచేసిన మోడీ మన రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని సిఎం రేవంత్ పేర్కొన్నారు. మతపరమైన రిజర్వేషన్లు లేవని సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. ముస్లిం రిజర్వేషన్లు రద్దు ఎపిలో ఎన్డీఏ కూటమి ఎందుకు లేదని సిఎం రేవంత్ ప్రశ్నించారు. ఒక వీడియో వైరల్ అయిన కేసులో తమపై



రంగంలోకి దిగిన ఎంహెచ్ఏ మోడీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా, నవనీత్ కౌర్ 15సెకన్ల కామెంట్స్ చేసినా బిజెపి నేతలపై ఎంహెచ్ఏ ఫిర్యాదు చేయలేదని సిఎం రేవంత్ దుయ్యబట్టారు. ఏజెన్సీలను బిజెపి దుర్వినియోగం చేస్తుందని ఇదే నిదర్శనమని ఆయన అన్నారు.

ఈడీ, సిబిఐ, ఎన్ఐఏలను బిజెపి అడ్డుపెట్టుకొని..

బిజెపి వాషింగ్ మెషిన్‌లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయాయా? అని సిఎం రేవంత్ నిలదీశారు. కాంగ్రెస్‌కు ఆదానీ, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోడీని ఒక్కటే అడుగుతున్నానని, ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ, అంబానీల ఆఫీసులపై, ఇళ్లలో సోదాలు నిర్వహించాలన్నారు. మోడీ ఆరోపణలు నిజమైతే వారిపై చర్యలు తీసుకోలేదని సిఎం రేవంత్ ప్రశ్నించారు. ఈడీ, సిబిఐ, ఎన్ఏలను అడ్డుగా పెట్టుకొని బిజెపి లబ్ధి పొందాలని చూస్తోందని, ఇప్పుడు ఢిల్లీ పోలీసుల ద్వారా భయపెట్టాలని చూస్తోందని సిఎం రేవంత్.

## ఉప్పల్‌లో విషాద ఘటన

హైదరాబాద్,హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో విషాదం చోటు చేసుకుంది. ఉప్పల్‌లోని ఆంధ్ర యువతి మండలిలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నంబర్ 349లో ఓటు వేసేందుకు ఓ మహిళ వచ్చింది. ఓటు వేసిన తర్వాత పోలింగ్ కేంద్రంలోనే ఆమె కుప్పకూలిపోయారు. దీంతో హుటాహుటిన ఆమెను ఉప్పల్‌లోని టీఎక్స్ హాస్పిటల్‌కు తరలించగా, అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని భరత్‌నగర్‌కు చెందిన గట్టు విజయలక్ష్మి(65)గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన సోమవారం మధ్యాహ్నం 12.10 గంటలకు చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com